త్రివేణి
బిస్కెట్లు
బిస్కెట్లు
తయారుచేయడంలో
ప్రవేశ మొదటిది
కలకత్తా-4

ఆంధ్రపత్రిక

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARARAO నంపుటం 51 నంచిక 288

శనివారం 23-1-1965 ★★★ THE ANDHRA PATRIKA 6 పుటలు : 8 పైసలు

సమితిసంస్కరణ జరిగితేనే ఇండోనీషియా పునఃప్రవేశం సాధ్యమట

జకార్తాపరత: లోకంమేలుకోరే తాము వైదొలగుతున్నట్లు సుబాండ్రియో లేఖ

ప్రధాన కార్యదర్శి థాంట్‌కు లాంబర్టస్ పాలార్ చే ధ్రువీకరణపత్రాల సమర్పణ

ఐక్యరాజ్యసమితి, జనవరి 22:

ఐక్యరాజ్యసమితినుంచి తాము వైదొలగుతున్నట్లు ఇండోనీషియా నిన్న అధికారపూర్వకంగా పత్రాలు అందజేసి ప్రపంచసంస్థ మేలుకోసమే తామాచర్య తీసుకున్నట్లు ప్రకటించింది.

సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్‌తో గంటసేపు సంభాషించినమీదట ఇండోనీషియా ప్రతినిధి శ్రీ లాంబెర్టస్ పాలార్ విలేఖరులతో ముచ్చటిస్తూ సమితి పూర్తిగా సంస్కరించబడితేతప్ప తాము మరి సమితిలో చేరడం సాధ్యంకాదన్నారు.

అంతకుమించి అయన వివరంగా తెల్పలేదు,

ఇండోనీసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో వ్రాసిన లేఖను శ్రీ పాలార్ శ్రీ థాంట్‌కు అందజేశారు. సమితి ప్రత్యేక సంస్థల (శిశుసహాయినిధి నిర్వాహకసంఘం, ప్రపంచ విజ్ఞాన సమితి, ఆహారవ్యవసాయవిషయక సంస్థ మొదలైనవాటినుంచికూడా ఇండోనీసియా వైదొలగుతున్నట్లు ఆ లేఖలో వుంది.

ఇండోనీసియాచర్య, సమితి సంస్కారం పొందడానికి దోహదమివ్వగలదనే ఆశాభావాన్ని ఆలేఖ ప్రకటించింది.

సమితి చరిత్రలో ఇటువంటి ఉపసంహరణ మునెన్నడూలేదు. భద్రతాసమితిలో మలేసియాకు స్థానమిచ్చినందుకు విరసనగా ఇండోనీసియా, సమితినుంచి వైదొలగింది.

మండలికి తాత్కాలికసభ్యుని ఎన్నుకొనటప్పుడు శాంతిభద్రతలకు చేసిన కృషిని పరిగణించాలని సమితి ప్రణాళికలో వున్నదని, బ్రిటిష్ మాతృదేశత్వానికి చిహ్నమైన మలేసియాను ఎన్నుకొనడం మండలి విధులను, లక్ష్యాన్ని అవహేళన చెయ్యడమేనని ముబాంద్రియో తన లేఖలో పేర్కొన్నారు.

జనవరి ఒకటవతేదీనుంచి సమితి సభ్యత్వాన్ని ఇండోనీసియా వదులుకొన్నా ఇండోనీసియా ప్రతినిధివర్గాన్ని న్యూయార్కునుంచి ఉపసంహరించడం, జకార్తాలో సమితి కార్యాలయం మూసివేయడం మార్చి ఒకటవ తేదివే సాధ్యమౌతుందని తెలియజేశారు.

సమితి కృషికి అవరోధాలు కలిగించే ఉద్దేశం కాని, సమితిని విచ్ఛిన్నంచేసే తలంపుకాని ఇండోనీసియాకు లేనందువల్లనే మలేసియా ఎన్నిక వ్యవహారంలో జకార్తా వేలుపెట్టలేదని పల్లడించారు. తమ ఉపసంహరణ మలేసియా సమస్య శీఘ్ర పరిష్కారానికి దోహద మివ్వగలదని కూడా అన్నారు.

వచ్చే జనవరికి మలేసియాకు మండలి సభ్యత్వం తీరిపోయిందికదా అని తాము సమితికి తిరిగి రాబోమని, సమితి ప్రణాళికను సరిదిద్ది, సంస్థను సంస్కరించినదీదటే పునః ప్రవేశపుమాట అని శ్రీ పాలార్ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

సమితినుంచి ఉపసంహరణకుకాని; రాజీనామాకుకాని సమితి ప్రణాళికలో అవకాశంలేదు.

ప్రధాన కార్యదర్శి ఇండోనీసియా ఉపసంహరణను ఒప్పుకొనక తప్పదని శ్రీ పాలార్ అన్నారు.

ఇండోనీసియా లేఖ విషయమై సమితి ప్రధానకార్యదర్శి కార్యాలయంనుంచి నిట్టి వ్యాఖ్యలేదు. ఇండోనీసియా సమితి సభ్యురాలుగా పరిగణిస్తున్నదీ లేదీకూడా యింకా తెల్పలేదు.

సమితినుంచి ఉపసంహరణ రాజకీయ నిర్ణయమని శ్రీ పాలార్ ఇంతకుముందు అన్నారు.

ఆగ్నేయ ఆసియాలో బ్రిటిష్ ప్రాబల్యం కొరకు సాధనమైన మలేసియాను అణచివేస్తామని ఇండోనీషియా [illegible]

అమెరికాలో రేవు సమ్మె

అంతంకాగల సూచల

న్యూయార్కు, జనవరి 22: అమెరికాలో రేవు పనివారు ఇప్పటికి 11 రోజులుగా సాగుతున్న సమ్మెను విరమించడానికి సిద్ధమైయుండుకున్నారు. కొత్త కాంట్రాక్టును ఆమోదించారు.

అమెరికా రేవుపనివారిసంఘంలో ఈ కొత్త కాంట్రాక్టు బ్రహ్మాండమైన మెజారిటీతో ఆమోదించబడింది. ఇతఃపూర్వం ఈ కార్మికులు తీసిన తిరస్కరించివున్నారు, ఇప్పుడు దానినే ఆమోదించారు. ఇంతటి మంచి కాంట్రాక్టు పూర్వం ఎప్పుడులేదని ఈసంఘం నాయకులు అన్నారు.

అయితే ఇప్పుడు ఇట్లా దీనిని ఆమోదించి కేంద్రమాత్రంవల్ల వెంటనే సమ్మె అంతం అవుతుందని, ఆసియాదేశాలు, ఇంకా కొన్ని తేలవలసిన విషయాలు వున్నాయివిగూడా ఈసంఘం నాయకులన్నారు.

జనసంఘం అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్ వ్యాస్‌కు విజయవాడలో స్వాగతం [illegible] చిత్రం: 12-వ వార్షికసభకు అధ్యక్షత వహిస్తున్నారు.

60 కోట్ల మేరకు [illegible]

[illegible] కునాల్ అచ్—లా [illegible] శ్రీ అబ్దుల్‌రహీం [illegible] ప్రదర్శన [illegible] ఉనారు. శ్రీ భాజబాబ్, జనవరి 22: [illegible] వహించుచున్నారు. [illegible] 1348 ఫసలీకి సరియైన [illegible] పబ్లిక్ గార్డెన్సులో [illegible] రోజావిడిగా ప్రారంభమైన ప్రథమ ప్రదర్శనమును సర్ అబ్దుల్ హైదరీ [illegible] యువ పట్టభద్రుల కృషిని [illegible] పొంగారు. ఆ రోజుల్లో హైదరాబాదులో పలు కమిషనరుగారుపుడు ప్రస్తుతకాలాతు గవరులు నవాబ్ మొహిదీనవాజ్ జంగ్ బహదూర్ ప్రదర్శనం ప్రాంతాన్ని పరిశుభ్రపుమనకు సిబ్బందిని పంపి [illegible] ఏర్పడిన సంఘానికి అందుకునారు. [illegible] పరిసరాలను వినియోగించి శాలల నిర్మాణకు కంట్రాక్టర్లు సేవను సంపాదించి [illegible] సరిమితులు ఉనా ప్రదర్శనమునకు [illegible] పనుల్లకు పాల్గొనుచుని. పని లోజాలున [illegible]

[illegible] నిమిత్తం [illegible] ప్రకటన చూపాందించి, వ్యవసాయ [illegible] కార్పొరేషన్ ఆమోదంపొందాలనీ, అధ్యాలో బ్యాంకురేటు పెరగకుండా నివారించాలని సమావేశం అభిప్రాయపడినది.

4 లుగువ ప్రణాళికాకాలంలో ప్రత్యేకధరాల పథకాన్ని అభివృద్ధికి పెట్టుబడిపెట్టేందుకు భూమితనాఖాబ్యాంకులు 75 కోట్ల రూపాయలమేరకు బుణాలివ్వగలమని ఈ సమావేశం అభిప్రాయపడుతున్నది. ఇందులో 25 కోట్ల రూపాయలు నాగార్జునసాగర్ ఆయకట్టు భూములకే అవసరమని మిగిలినది. తుంగభద్ర హైలెవల్ కాలువ ఆయకట్టు భూములకు, కొయ్యూరి, జీడిపప్పు, కాఫీతోటలు మొదలైన వాటి అభివృద్ధి కార్యక్రమాలకు కావలసి ఉంటుందని సమావేశం వివరించింది.

భూమి తనఖా బ్యాంకులు దీర్ఘకాలిక బుణాలపై వడ్డీ రేటును అరంబాపు శాతానికి లగ్గించేందుకై [illegible] ఇప్పటికిందిగాకేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించనున్నదిగా భూమి అలిఖాబ్యాంకుల అఖిలభారత సంఘాన్ని ఈ సమావేశం కోరింది.

భారతదేశంలో ఆస్ట్రేలియా రాయబారిగా నియుక్తులైన శ్రీ ఆలీఖదారి జనవరి 20 వ తేదీన న్యూఢిల్లీ రాష్ట్రపతిభవన్‌లో రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణకు తమ నియామకఅధికారపత్రాలనుసమర్పిస్తున్నారు.

నాగప్రాంతం భారత్ అంతర్భాగమన్న ప్రాతిపదికపైనే పరిష్కారం

శాంతి ప్రతినిధివర్గం నిర్ణయానికి ప్రభుత్వం హర్షం: ఫిబ్రవరి 23-వ తేదీకి చర్చల వాయిదా

కోహిమా, జనవరి 21: నాగప్రాంత శాంతి ప్రతినిధి వర్గం ప్రతిపాదనలపై భారత ప్రభుత్వం తన సమాధానాన్ని నే డిక్కడ ఆ ప్రతినిధివర్గానికే అందజేసింది.

నాగప్రాంతం భారత్ అంతర్భాగమై వున్నప్పుడే సమస్య శాంతియుత పరిష్కారం సుగమమౌతుందని శాంతి ప్రతిపాదనలలోని 13 వ పారాగ్రాఫ్‌ద్వారా శాంతి ప్రతినిధివర్గం నిర్ణయించడంవల్ల భారత ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. ఇది కార్యరూపం ధరించగలదనే ఆశాభావాన్ని ప్రకటించిందికూడా.

జనవరి 21 వ తేదీన రూపొందిన సమాధానంపై శ్రీ వై. డి. గుండేవియా సంతకం చేశారు. శాంతి ప్రతినిధివర్గ సభ్యుడు శ్రీ బి. పి. చాలీహా అది ఉద్దేశించబడింది.

శాంతి ప్రతినిధివర్గం వాదన వద్దతిని, చేసిన ఊహాగానాలను భారతప్రభుత్వం అమోదించకపోయినా, నాగప్రాంతం భారత్ అంతర్భాగమనే ప్రాతిపదికపైనే సమస్య పరిష్కారం సాధ్యమనే నిర్ణయాన్ని హర్షిస్తున్నట్లు సమాధానంలో పేర్కొన్నారు.

నాగజాతివర్గాలన్నింటిఆశయాలనుసంతృప్తిపరచగల విధంగా నాగప్రాంతం ఇప్పటి ప్రతిపత్తిలో మార్పులు కూర్పులు చెయ్యడానికి తాము సిద్ధమేనని ఈ సంప్రతింపులు ప్రారంభమైనప్పటినుంచి భారతప్రభుత్వ ప్రతినిధి వర్గం చెబుతూనే వున్నట్లు సమాధానంలో పేర్కొన్నారు. ఈ విధమైన పరిష్కారం చాలా న్యాయమూ సమంజసమూ అని శాంతి ప్రతినిధివర్గం భావించడం హర్షదాయకమన్నారు.

చర్చల వాయిదా

నేడు కోహిమాలో భారతప్రభుత్వం నాగజాతి అజ్ఞాతవాసుల ప్రతినిధివర్గాలతోనూ [illegible] నేడు తేలగ భిన్నమైన రెండుగుంపులవేరు జరిగిన చర్చలు జరుగుతాయి.

నాగప్రాంతంలో సంపూర్ణ వివారణకాలం మంగళవారం-మార్చి ఆరవతేదీనరకు-అమలుతో పుంజేందుకు ఉభయ ప్రతినిధివర్గాలు అంగీకరించినవి.

నేడు రహస్యంగా జరిగిన చర్చలలో మైత్రి సద్భావాలు వ్యక్తమైనవట. చర్చలకు ముందే భారత్ సమాధానం అందజెయ్యబడింది.

శాంతిప్రతినిధివర్గం సభ్యులు ముగ్గురిలోని యిద్దరు—శ్రీ జయప్రకాశ్‌నారాయణ్, రెవరెండ్ మైకేల్‌స్కాట్ పరిశీలకులుగా నేటి చర్చలకు హాజరైనారు.

కొహిమాకు ఉత్తరంగా దాదాపు 80 మైళ్ళదూరంలోకల మొకోచుంగ్ సమీప ప్రాంతం ఖెన్సాకు చర్చాస్థలి మార్చదగునని అజ్ఞాతవాసుల ప్రతినిధివర్గం నేడు కోరింది. ఆలోచించి చెబుతామని ప్రభుత్వ ప్రతినిధి వర్గంవారన్నారు.

ప్రభుత్వ ప్రతినిధి వర్గం శనివారం ఉదయం న్యూఢిల్లీకి బయలుదేరి వెడుతుంది.

నాగప్రాంతంలో పరిస్థితిని పరిశీలించేందుకై కాంగ్రెస్, ప్రతిపక్షసభ్యులతోకూడిన పార్లమెంటరీ ప్రతినిధివర్గం వచ్చే మాసారంభంలో బయలుదేరనున్నదని నేటి సమావేశంలోనే ప్రభుత్వ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ గుండేవియా తెలియజేశారు.

ట్రాంబేలో ప్రధాని కార్యక్రమం

బొంబాయి, జనవరి 22: ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు ఇచ్చటకు వచ్చినప్పుడు విమానాశ్రయంలో ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వబడింది. విమానాశ్రయంనుంచి ప్రధాని నేరుగా ట్రాంబేకు వెళ్లారు. అక్కడ ఫ్యూటోనియం కర్మాగారానికి ఆయన ప్రారంభోత్సవం జరుపుతారు.

శ్రీ శాస్త్రితోకూడా వారిభార్య, విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్, జలవిద్యుత్ శాఖామంత్రి డా. కె. ఎల్. రావులుకూడా వున్నారు.

మధ్యప్రదేశ్‌లో మేలిరకం బొగ్గు

న్యూఢిల్లీ, జనవరి 21: మధ్యప్రదేశ్‌లో బస్తర్ జిల్లాలో ఇనికోశేరా అనేచోట మేలిరకబొగ్గు (సెమి-కోకింగ్) పొరలుగల గనులు ప్రభుత్వ పర్యాయం కన్పించాయి.

పశ్చిమముఖ ప్రదక్షిణ అమెరికా కొత్తఉపగ్రహం

కాలిఫోర్నియా, జనవరి 22: అట్లాస్ ఖండాంతరవేధిని అమెరికా నేడు ప్రయోగించింది. భూమండలాన్ని పశ్చిమదిశగా ప్రదక్షిణం చెయ్యడానికి ఒక కృత్రిమ ఉపగ్రహం దానిలో ఉంచబడింది.

కృత్రిమ ఉపగ్రహం కక్ష్యలోనికి ప్రవేశించినట్లు వెంటనే ధ్రువపరచలేమని వైమానికదళం గతరాత్రి ప్రకటించింది. రాకెట్ కొనకాక రాకెట్ ప్రక్కన కృత్రిమ ఉపగ్రహాన్ని పెట్టి ప్రయోగించడం ఇదే మొదటిసారి.

మెర్కైనర్ వైఫల్యం

కుజగ్రహానికి పుగా వదలించిన మెర్కైనర్ వ్యోమనౌకలో ఒక సాధనం సరిగా పనిచెయ్యలేదని వ్యోమ పరిశోధనసంస్థ నేడు ప్రకటించింది.

సూర్యమండలంనుంచి వెలువడుతున్న అణువులు గురించి సమాచారం సేకరించడంకూడా వ్యోమనౌక ప్రయోగ ఉద్దేశాలలో ఒకటి, నవంబర్ 28 వ తేదీన ప్రయోగించబడిన వ్యోమనౌక నేటి మధ్యాహ్నానికి 930 లక్షల మైళ్లికుపైగా ప్రయాణించి వుంటుంది. ప్రయాణం మొదలుపెట్టిన రెండు వారాలకు ఒక ముఖ్య సాధనం చెడిపోయింది. అంతా సవ్యంగావుంటే జూలై 14 న అది కుజగ్రహం దాటి వుండేది; ఛాయాచిత్రాలుతీసి, శాస్త్రజ్ఞులకు సమాచారాలు పంపేదికూడా.

ఆఫ్రేసియా మహాసభ

మే 20 న జరగవచ్చు

టోక్యో, జనవరి 21: మార్చి 20 న జరగవలసివున్న ఆఫ్రేసియా మహాసభ ఇప్పుడు మే 20 న జరగవచ్చునని తెలుస్తున్నది.

ఈసభ అభిప్రాయపడ్డారని తెలుస్తున్నది. జరగవచ్చునని ఇండోనీషియాలో ఈ విధంగా జరగ ప్రభుత్వానికి తెలియజేయగా ప్రభుత్వం జపాన్ జకార్తాలోని జపాను రాయబారికి ఇండోనీషియా ప్రభుత్వం ఈ విషయాన్ని తెలియజేసినట్లు జపాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

అయితే ఇప్పుడు వాయిదాపడుతున్నదా, ఈ మహాసభ ఎందుకు రాయబారికి తెలియలేదో. ఇండోనీషియా జపాను జపాను రాయబారి సూచించినట్లు కన్పించడంలేదు. రాలులేవు. అలాంటి వార్తలో ఈ విషయం ఇప్పుడు సమితిలో మించింది గనుక, ఏ [illegible] ఇండోనీషియా నిష్క్రమించి సభలో పాల్గొనేది [illegible] యే రాష్ట్రాలు ఇప్పుడు ఈ ప్రధాని శ్రీ సాటో [illegible] తాము చర్చలేమని జపాను అన్నారు.

ఆంధ్రప్ర[illegible] తోళ్ల మండలి [illegible] అధ్యక్షుడు

హైదరాబాద్, జనవరి 22: శ్రీ వేణుకూర్మయ్యగుప్త అల్లాడి ఆంధ్రప్రదేశ్ తోళ్ల నియమిండా [illegible] సంవత్సరాలపాటు [illegible] మండలి అధ్యక్షుడుగా [illegible]

సింహళ చలనచిత్రానికి 'బంగారు నెమలి'

బెంగాలీచిత్రం నటీమణులు 5 గురికి గ్రూప్ బహుమతి: ఉత్సవం ముగింపు

న్యూఢిల్లీ, జనవరి 22: తృతీయ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో బోట్‌క్లబ్బులో ప్రదర్శించబడినకథాచిత్రాలలో శ్రీలంక పంపిన "గంప్రాలియా" కు "బంగారు నెమలి" బహుమతి లభించింది.

బహుమతుల నిర్ణాయకసంఘం ఆ చిత్రంలోని కవిత, అంతఃకరణప్రవృత్తుల చిత్రీకరణ, అవేని మానవ సంబంధాలను ఎలా బలంగా ఆకర్షణీయంగా చిత్రితంచేసిందీ మెచ్చుకోదగినదిగా వున్నదని అభిప్రాయపడి ఈ నిర్ణయంచేసింది. డాక్యుమెంటరీలో క్యూబా చిత్రం "పైక్లోన్"కు కూడా బంగారునెమలి లభించింది. దీనికి వ్యాఖ్యానంలేదు. కాని దృశ్యం, సంగీతమయిన ధ్వనులు, పిటి ప్రభావంతో ఆ చిత్రం ప్రేక్షకులకు సుబోధకమయ్యేట్లు తీయబడినది.

బెంగాలీచిత్రం "నిర్జన పైకిలో" లో నటించిన ఐదుగురు ముఖ్య నటీమణులకు సంయుక్తంగా 'వెండి నెమలి'ని ఉత్తమ నటనకు బహుమతిగా నిర్ణయించారు. జాపనీస్ చిత్రం "కక్ ఎ బట్ టిప్" ప్రత్యేకంగా ఉదహరించబడిన బహుమతి పొందింది.

ఉత్తమ నటుడుగా రష్యన్ చిత్రం 'టేల్ ఆఫ్ ది డాన్'లో నటించిన 'యూజిని శిమొ నోవ్'కు ఉత్తమ నటనకు బహుమతి వెండి నెమలి ప్రసాదించారు. ఇటలియన్ చిత్రం 'ది యంగ్‌సన్'కు 'కంచునెమలి' ప్రత్యేక జ్యూరీ బహుమతి ఇచ్చారు. ఈ చిత్రంలో అద్భుతంగా నటించిన 'లారా ఎఫ్రికియన్' అనే నటీమణిని ప్రశంసించారు.

బెంగాలీచిత్రంలో నటీమణుల పేర్లు: షర్మిలా ఠాగూర్, చాయాదేవి, భారతీదేవి, రేణుకారాయ్, ఉమాగుహఠాకూర్.

కలర్ ఫోటోగ్రఫీకి జెకోస్లోవేకియా చిత్రం 'జన్‌సికో' ఒక కంచునెమలి బహుమతిని పొందింది. దీని ఛాయాగ్రాహకుడు ఫ్లాడీమిల్ జెసినా కలకత్తాలోని 'సినీ క్లబ్' వారి బహుమతి బంగారు 'బెంగాలీ ఫుల్' ఎవ్ సుభదేవ్ అనే నటునికి వచ్చింది. ఇతను ఒక డాక్యుమెంటరీలో నటించాడు.

బహుమతులను ఉపరాష్ట్రపతి శ్రీ జకీర్ హుస్సేన్ నిన్న సాయంత్రం వ్యయంగా అందజేశారు. ఈ సందర్భంలో ఆయన ప్రపంచగమ్యాన్ని వివిధ సంస్కృతులు సంప్రదాయాలు గల ప్రజలమధ్య పరస్పర అవగాహన పెంపొందించేందుకు సినిమా చాలాశక్తివంతమయిన సాధ్యంగా పేర్కొన్నారు. దౌర్జన్యాన్ని, ఉగ్రవ్యతిరేక ప్రవృత్తిని, సినిమాలు ఎన్నడూ ఏరూపంలోను రెచ్చగొట్టరాదని హెచ్చరించారు. విద్యారంగంలో సినిమా పరిశ్రమ భాధ్యత ఎంతయినా కలదని తెలిపారు. ప్రపంచంలోని ఉత్తమ అధ్యాపకుల అనుభావాలను, విద్యా విజ్ఞానాలను ప్రతి తరగతికి తీసుకురాగల శక్తి సినిమాకు కలదని చెప్పారు. విద్యాతలదాలా ఇందుకోసం కృషిచేసి యువజనులు ఉత్తేజపరచుటకు కళను, నిజమయిన జీవితాన్ని, కూడా గలిగేట్లుగా చిత్రాలు తీయాలని కోరారు.

కథాచిత్రాలు, డాక్యుమెంటరీలు, నిర్ణాయక సంఘాల సభ్యులను సంఘాధ్యక్షులు శ్రీ సత్యజిత్‌రాయ్ రాష్ట్రపతికి పరిచయంచేశారు.

రష్యాలోని అజర్‌బైజాన్ సాంస్కృతిక శాఖామంత్రి శ్రీ జైరామోవ్ మాట్లాడుతూ భారతప్రభుత్వి ఆదరాభిమానాలకు, స్నేహసద్భావాలకు, కృతజ్ఞత తెలిపారు.

పోటీలో 19 కథాచిత్రాలు ప్రదర్శించబడినవి. బహుమతులకు ఆరింటిని, ప్రత్యేకంగా ఉదహరించడానికి ఒకటి, ప్రత్యేక బహుమతికి ఒకటి, నిర్ణయించారు.

పోలిష్‌చిత్రం 'దిమ్యూటర్'కు ఒక ప్రత్యేక సందేశాన్ని మానవాళికి ఇచ్చిన తీరుకుగాను 'కంచు నెమలి'ని బహూకరించారు. మూడవ బహుమతి కెనెడియన్‌చిత్రం 'క్యానన్'కు లభించింది.

చలనచిత్రోత్సవం నేడు ముగిసేముందు ప్రముఖ హిందీనటి 'గీతాబాలి' మృతికి సానుభూతి మానకంగా సభ్యులు, అతిథులు, నిముషంసేపు మౌనం పాటించారు.

భారత్‌లో బర్మా అధ్యక్షుని యాత్ర

న్యూఢిల్లీ, జన 21: బర్మా అధ్యక్షుడు జనరల్ నీవిన్ భారత్‌లో ఫిబ్రవరి 5 మొదలు 12 దాకా పర్యటన సాగిస్తారు. ఆయనతో గూడా ఈ పర్యటనలో మదాంనీవిన్ పాల్గొంటారు.

ఆయూబ్ కుమారునిపై హైకోర్టులో విచారణ

కరాచీ అల్లర్లలో పాల్గొన్నట్లు పౌరుని ఫిర్యాదుపై

కరాచీ, జనవరి 22: అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ కుమారునిపై ఒకానొక పౌరుడు తెచ్చిన ఫిర్యాదును గూర్చి పశ్చిమ పాకిస్థాన్ హైకోర్టు విచారిస్తుంది.

శ్రీ ఆయూబ్‌కుమారుడుకెప్టెన్ గౌహర్ ఆయూబ్; ఆయన పారిశ్రామికవేత్త. అధ్యక్షుడు ఆయూబ్‌కు అంగరక్షకుడుగా గూడా వుంటున్నారు. ఈనెల తొలిరోజుల్లో కరాచీలో జరిగిన అల్లర్లలో ఈ యన పాల్గొన్నట్లు శ్రీ షాం సుద్దీన్ అనేపౌరుడు ఫిర్యాదుచేశారు.

శ్రీ ఆయూబ్‌ఖాన్‌కు అంగరక్షకుడుగా వుంటూ, ఈయన జనవరి 4 వ అధ్యక్షపదవి ఎన్నికలో తన తండ్రి గెలుపునందర్భంలో ఒక ఊరేగింపునకు నాయకత్వం వహించారని, ఆ ఊరేగింపును నడిపారని శ్రీ షాం సుద్దీన్ ఆరోపించారు.

ఆ తర్వాత ఈ ఊరేగింపు అల్లరిగామారిందని, అప్పుడు హత్యలు, హత్యాప్రయత్నాలు, స్వాధీనాలు, దోపిడీలు జరిగాయని, ప్రధానంగా లియాఖాతాదాద్ ప్రాంతంలో విలువుగా దాడిచేసి పోయిందనికూడా శ్రీ షాంసుద్దీన్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

శ్రీ షాం సుద్దీన్ లియా ఖాతా ప్రాంతంలో నివసిస్తున్నాడు. ఇతను ఫిర్యాదులో అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ ఇంకోట్రస్టు చుట్టంతో సహా మరో [illegible] చారు.

ఈ కేసు విన్నమీదట [illegible] ఖాలీసి, ముందుజాగ్రత్తగా [illegible] కుప్పదరభాను [illegible] ఈ కేసువిచారణ [illegible]

TYREtREADS'
Ajanta CT/63-22



రిపబ్లిక్‌దినోత్సవ సన్నాహాలు: న్యూఢిల్లీలోని రాజ్‌పథ్‌లో జనవరి 26 న జరిగే 'పరేడ్'కు తయారుఅవుతున్న కొంతమంది విద్యార్థులు.

కావలెను

సంద్యాల మునిసిపాలిటీ

బిల్డింగు సర్వేయరునకు లైసెన్సు జారీ చేయుట.

తగిన అర్హతలు కలిగియుంటూ, ఈ మునిసిపాలిటీలో లైసెన్సు పొందిన సర్వేయరుగా పనిచేయగోరు వారినుండి 31-1-1965 తేదీన గాని అంతకుముందు గాని కమీషనరువారి ఆఫీసువకు చేరునట్లుగా దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రజలు కట్టదలచిన గృహములకు అభ్యర్థి ప్లానులు తయారుచేయుటకై యిండవలెను. సర్వేయర్లుగా, ఓవర్సియర్లుగా పని చేసి రిటైరైన వారుకూడా దరఖాస్తు చేయవచ్చును.

ఎస్. మంగాచార్యులు,
మునిసిపల్ కమిషనరు, సంద్యాల.

తాడిపత్రి మునిసిపాలిటీ

మున్సిపల్ బస్ స్టాండులో క్రొత్తగా నిర్మింపబడిన లాడ్జింగు మరియు బోర్డింగు గృహమును అద్దెకిచ్చుట విషయము తేది 16-1-65 మరియు 18-1-65 నాటి ఆంధ్రపత్రికలో ప్రకటించిన 11-1-65 తేది నేటు నోటిఫికేషనుకు ఈ క్రింది సవరణ చేయడమైనది. సవరణ

తేది 16-1-65 మరియు 18-1-65 నాటి న్యూస్ పేపరులో ప్రకటించిన ప్రకారము '3-2-65 తేది గురువారము ఉదయం 9-30 గంటలకు' బదులు '3-2-65 తేది బుధవారము ఉదయం 9-30 గంటలకు' అని చదువుకొనవలెను.

19-1-65 తాడిపత్రి } (సం) పి. వి. రమణయ్య, కమీషనర్ & స్పెషల్ ఆఫీసర్.

మద్రాసు హైకోర్టు

ఒరిజినల్ సైడ్

O. P. No. 234/1957

లో

కంపెనీ అప్లికేషన్ నెం. 268/1964

(ప్రభాకర్ గ్లాస్ వర్క్సు లిమిటెడ్ (లిక్విడేషన్‌లో ఉన్న కంపెనీ) విషయములో—

కంపెనీలో లోగడ మెంబర్లుగా వుండిన (సివరెన్సు వాటాదారులకున్ను, కంట్రిబ్యూటరీలకున్ను,

ఈ క్రింది ఉత్తర్వులకొరకు అఫిషియల్ లిక్విడేటర్ పై అప్లికేషన్ దాఖలు చేసియున్నారని తెలిసికొనవలసినదిగా లూ నోటీసు యివ్వడమైనది.

(1) (ఎ) కంపెనీ సాధారణ ఆదాయము నుండి, కంపెనీ చెల్లించవలసిన బాకీలకు లభించిన లేక కావలసిన మొత్తముకంటే ఖర్చు పెట్టు అయినప్పటికిన్ని లోగడ మెంబర్లు కాని నోటీసుద్వారా చెల్లించిన మొత్తములో కొంత భాగమును తమవద్ద వుంచుకొనుటకు అఫిషియల్ లిక్విడేటరు స్వాతంత్ర్యము కలిగి యుండవలెనియు,

(బి) కంపెనీ అప్లికేషన్ నెంబరు 1197/1959 లో 4-9-1959 తేదిగల హైకోర్టు ఆర్డరు ప్రకారము, బ్యాలెన్సు ఆర్డరు పొంది కాంట్రిబ్యూటరీలు (లోగడ మెంబర్లుకు) జారీచేసిన కాల్ నోటీసు అమలు జరుపుటకు అఫిషియల్ లిక్విడేటరు అవసరమైన అదనపు ఖర్చులు తీసికొనవలసినదియు

(2) ఇందుకుమారుగా లోగడ సభ్యులకు, తాము కంపెనీ సభ్యులుగా లేని వాటినుండి కంపెనీ చేసిన అప్పులకు సొమ్ము చెల్లించవలసిన బాధ్యత లేదనియు, బాకీలు కంపెనీ జనరల్ ఆదాయములో చెల్లించవలెననియు కోర్టువారు తీర్మానించినయెడల, లోగడ సభ్యులవద్ద నుండి వసూలుపర్చిన డబ్బును వారికి దరఖాస్తుదారు కానుచేయుటకు అనుమతి ఇవ్వవలసినదనియు,

(3) లోగడ సభ్యులవద్దనుండి వసూలు పర్చిన మొత్తమునంతయు వారికి తిరిగి ఇచ్చివేయుటకు ప్రస్తుతమున్న డబ్బు చాలదనున ప్రివెన్సు వాటాదారులందరివద్ద వాటా 1 కి రు. 7/- వంతున రాబట్టుకొనుటకు తగిన ఖర్చులు తీసికొనుటకు దరఖాస్తుదారునకు అనుమతి యివ్వవలసినదనియు,

(4) మరియు లూ కోర్టువారికి ఉచితమని తోచిన యితర అవసరమైన ఉత్తర్వులు యివ్వవలసిన దనియు

దాఖలు చేసిన పై దరఖాస్తు, కంపెనీ జడ్జి యెదుట విచారణకు 8 జనవరి 1965 శుక్రవారము వాయిదా వడియుండి, మరల 12 ఫిబ్రవరి 1965 తేది శుక్రవారము ఉదయం 10-45 గంటలకు విచారింపబడుటకై వాయిదా వేయడమైనది.

తే. వెంకటేశ్వరన్,
హైకోర్టు, మద్రాసు } అఫిషియల్ లిక్విడేటర్.
18-1-1965

బోగోలు (గామ పంచాయతీ, (నెల్లూరు జిలా)

టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనులకు 2[illegible]-2-65 తేది మంగళవారము సా॥ 4 గంటల వరకు టెండర్లు బోగోలు పంచాయతీ స్పెషలాఫీసరుగారిచే గానీ, వారి అధికారము పొందిన వారిచేగానీ తీసుకొనబడును. అదే రోజు సాయంత్రము 5 గంటలకు సదరు సీలువేయబడిన టెండర్లు, అర్జీదారు వారైన టెండరుదార్ల సమక్షములో తెరవబడును. సకాలములో చేరని టెండర్లు, ధరాత్తు చెల్లించని టెండర్లు నిరాకరింపబడును. మిగతా వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

వరుస నెంబరు	పని వివరము	ఎస్టిమేటు మొత్తము	చెల్లించవలసిన డిపాజిట్టు మొత్తం
		రు.	రు.
1.	బ్రాహ్మణ (కాక రోడ్డునుండి పంచాయతీ ఆఫీసు ముందరగా పోవు వీధి పైరుకాలువనిర్మించుట	3800	190
2.	ఆంగ్లో యిండియన్ కాలనీలో (కొత్తగా నిర్మించిన సిమెంటు బోలు వీధి (గావెల్‌రోడ్డు నిర్మించుట	710	36
3.	బోగోలులో అక్కరాజు వారి వీధికి మెటల్ రోడ్డు నిర్మించుట	750	38
4.	బోగోలు రామమందిరం నుండి [illegible]మరగా రైల్వే లెవెల్ (క్రాసింగు వరకు పోవు వీధికి మరమ్మత్తులు చేసి రోడ్డు నిర్మించుట	2000	100
5.	బోగోలులో (బ్రాహ్మణ (కాకరోడ్డు నుండి పంచాయతీ ఆఫీసుముందరగా పోవు వీధికి మెటల్ రోడ్డు నిర్మించుట	750	38
	P[illegible]రంలో మామిడిచెట్లు వాటికి రిపేర్లు	2000	100

(Private[illegible]ను,
Patrika Pre[illegible]
Editor: S. Sa[illegible]

(సం) జి. నరసింహారావు,
స్పెషల్ ఆఫీసరు, బోగోలు పంచాయతీ.

రైళ్ల రాకపోకలు

(సెంట్రల్)

	బ. వే	చే. వే
హావుడా ఎక్స్‌ప్రెస్	8-40	16-40
హావుడా మెయిల్	20-15	5-55
జి. టి. ఎక్స్‌ప్రెస్	12-00	14-10
ఢిల్లీ జనతాఎక్స్‌ప్రెస్	16-20	15-55
బొంబాయి మెయిల్	21-20	5-25
బొంబాయి ఎక్స్‌ప్రెస్	9-00	18-05
బెంగుళూరుమెయిల్	21-05	5-40
బెంగుళూరుఎక్స్‌ప్రెస్	12-30	19-00
మెంగుళూరుమెయిల్	18-20	7-40
కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్	19-30	8-05
నీలగిరి ఎక్స్‌ప్రెస్	20-05	7-00
మాడ్రిల్లీ ఎయిర్‌కండిషన్ 1 సదరన్ ఎక్స్‌ప్రెస్	16-00	10-55
బ్రిందావన్‌ఎక్స్‌ప్రెస్	8-00	13-40
జలార్‌పేటఎక్స్‌ప్రెస్	16-30	10-00
బొంబాయి, జనతా ఎక్స్‌ప్రెస్	13-45	14-25
వాల్తేరు పాసింజరు	18-35	14-45
విజయవాడ పాసెంజరు	23-30	4-25
రాయచూర్ పాసింజరు	9-15	17-05
కోయంబత్తూరు పాసెంజరు	21-00	6-10
బెంగుళూరు పాసింజరు	6-10	20-45
జలార్‌పేట పాసింజరు	11-30	13-50
రేణిగుంట పాసింజరు	17-00	9.35
ఆర్కోణం పాసింజరు	17-45	—
గూడూరు పాసింజరు (వయా ఆర్కోణం)	—	22-00
గూడూరు పాసింజరు	7-05	21-25

(ఎగ్మూర్)

మెయిన్ లైన్:—

	బ. వే	చే. వే
ధనుష్కోడి బోట్ మెయిల్	19-10	8-10
త్రివేండ్రం పాసిం.	21-15	6-00
టెంకాశి పాసింజరు	7-30	20-45
మధుర పాసెంజర్ పాసి	21-45	5-20
మయూరం పాసిం	15-35	—
విల్లుపురం పాసిం.	—	11-50
మధుర జనతా ఎక్స్	15-00	7-00
కార్డులైన్:—		
తిరునెల్వేలి ఎక్స్‌ప్రెస్	18-45	8-50
త్రివేండ్రం ఎక్స్	19-40	7-25
ట్యూటికారన్	20-50	6-35
ధనుష్కోడి పాసిం	10-00	16-30

ఏలూరు అడిషనలు జిల్లా కోర్టులో

E.P. 16/62 O.S. 9/61

ఎంగమనేని శకుంతలాదేవి:— డిక్రీ హోల్డరు.
మాజేటి సుబ్బారావు వగైరా:— జడ్జిమెంటు డెటర్లు.

దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి, సై కోర్టువారివల్ల తేది 8-2-1965 న వేలం వేయబడును. కొనదలచినవారు పాడుకోవచ్చును.

పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు తాలూకా, ఏలూరు గ్రామంలోని ఏలూరు మ్యునిసిపల్ బస్తీ 14 వ వార్డులో స. గ. 564 లో స్థలంలో ఉండియున్న ఆంధ్రా బ్యాంకు మేడ. Door No. 22-10-22 యున్నూ; దీనిని అంటియున్న 12 కొట్లు Door Nos. 20-10-23, 22-1-236, 237, 238, 239, 240, 241, 242, 243, 22-1-233, 234, 235. Total 12 కొట్లు. హద్దులు:

తూర్పు & దక్షిణం: ప్రతివాదులకు గల 12 కొట్లు. పడమర: రోడ్డు. ఉత్తరం: సుబ్బారావు రుక్మిణమ్మ కొంత భాగమున్ను, కొంత భాగము పాకలు యితరులని యున్నవి.

ఈ హద్దుల మధ్య 564 పాకలు యిందులో ఉండుకొన్న ఆంధ్రా బ్యాంకు మేడ యున్ను, ఈ మేడకు అంటియున్న 12 కొట్లున్ను, యిందలి తలుపులు, ద్వార బంధములు సహా. సదరు ఆస్తికి మునిసిపలు పన్ను రు. 356-09 లు.

ఈ నెంబరులో మెస్సర్సు మాజేటి రామమోహనరావు a Firm carrying on business in Partnership at Vijayawada దాఖలుచేసిన EA 138/62 నెంబరు పిటీషనుమీద 25-8-1964 తేదిని కోర్టువారు వేసిన అర్డరు ప్రకారం పై వరం వారికి ప్రతివాదులు ఇవ్వవలసిన Mortgage by deposit of title deeds యొక్క బాకీ రు. 106,690/- లకు లోబడి సదరు ఆస్తి వేలం కావలెను. సదరు బాకీకి లోబడి వర్జతిని Upset Price రు. 10,000/- లు.

కొమాండూరి జగన్నాధాచారి,
డిక్రీ హోల్డరు తరపు అడ్వొకేటు.



గత 16 వ తేదీన పూలో నమూనాపైన రైఫిల్ షూటింగ్ పోటీలో గెలుపొందిన సిద్ధప్పబసవరాజ్ చందర్‌కు సదాతి దళాధినేత జనరల్ జె. ఎస్. చౌధురి రాష్ట్రపతి స్వర్ణపతకము, రజతపతకాలు ట్రాఫీ బహూకరించినప్పటి చిత్రం.



గుండెబబ్బులు, యింకా కొన్ని అంటువ్యాధులలో బాధపడే రోగులకు ఆస్పత్రిలో చికిత్స చేయుటానికి, నిష్పక్షపాతమైన నూతన పరిశోధనల సహాయంతో బ్రిటన్ ఒక 'ఆంతరిక్ష' మందసాన్ని తయారు చేస్తున్నది. పందెపు కారు అస్పత్రిలో ఉండే లూ మందసంలో రోగులు పడుకోటానికి కూర్చోటానికి సౌకర్యం ఉంది. (యు. పి. ఐ.)

ఉపఎన్నికలో బ్రిటిష్ విదేశాంగమంత్రి ఓటమి

లేబర్‌పార్టీ మంత్రివర్గంపై ప్రజల తీర్పు అని కన్సర్వేటివ్ నాయకుని వ్యాఖ్య

లండన్, జనవరి 22: కామన్స్‌సభ స్థానానికి లేటన్ నియోజకవర్గం ఉప ఎన్నికలో బ్రిటన్ విదేశాంగ మంత్రి శ్రీ పాట్రిక్ గార్డన్ వాకర్‌ను ఓడించి కన్సర్వేటివ్ అభ్యర్థి అత్యంతవిస్మయదాయకంగా గెలుపొందారు.

గత అక్టోబర్‌నెలలో జరిగిన జనరల్ ఎన్నికలలో లేబర్‌పార్టీ అభ్యర్థి 7926 వోట్ల మెజారిటీతో గెలుపొందిన లేటన్ నియోజకవర్గంలో ఈ పర్యాయం కన్సర్వేటివ్ పార్టి అభ్యర్థి 205 వోట్ల మెజారిటీతో గెలుపొందారు. ఎన్నికఫలితం నేడు ఉదయం ప్రకటించారు.

ఈ ఎన్నికఫలితం "అత్యంత నిస్పృహ జనకమైనది" అని శ్రీ గార్డన్‌వాకర్ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికఫలితంగా 630 స్థానాలకల కామన్స్‌సభలో అధికారపక్షమైన లేబర్ పార్టీకి మూడుస్థానాల మెజారిటీ మాత్రమే మిగిలింది.

శ్రీ గార్డన్‌కు 3 [illegible] విదేశాంగ మంత్రిపదవిని [illegible] కలిగించడం సంభవ [illegible] మరొకరిని నియ[illegible] మని రాజకీయవర్గాలవారు [illegible]. అనంతరం జరిగిన ద్వితీయ ప్రపంచ యుద్ధ [illegible] బ్రిటిష్ ఎన్నికలలోకల్లా [illegible] వర్గ ఎన్నికఫలితమే అత్యం[illegible] మైనదని పరిశీలకులు వ్యా[illegible].

మిడ్‌లాండ్స్‌లోని మల్[illegible] ఉపఎన్నికలో సాంకేతిక (పాంక్‌కషన్స్) గెలుపొందా[illegible] లేబర్‌పార్టి ప్రభు[illegible] పై ఈ ఎన్నిక [illegible]విస్తున్నట్టు కన్స[illegible] విదేశాంగమంత్రిగా "గత 100 రోజులలో [illegible] త్వం అనుసరించిన విధానా[illegible] ప్రజల వ్యాఖ్యానంగా" బా[illegible] రేటివ్ మంత్రివర్గంలో [illegible] వ్యవహరించిన శ్రీ పెత్రిక్ గా[illegible] నించారు.

పంజాబ్‌నుండి పప్పుదినుసులు

మద్రాస్, జనవరి 21: ప్రభుత్వకాపాసు మద్రాస్‌కు పప్పుదినుసులను సరఫరాచేయడానికి పంజాబ్, రాజస్థాన్ ప్రభుత్వాలు అంగీకరించాయి. వాటిని తెప్పించుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

నేడు శాసనసభలో ఈ విషయాన్ని తెలియజేసి ఇళ్లు అందిన నగరజనుల సహకారసంఘాల ద్వారా విక్రయించనున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

తుఫాన్ బాధితులకు ఫిలిం వాణిజ్య మండలి విరాళం

మద్రాస్, జనవరి 22: దక్షిణభారత ఫిలిం వాణిజ్యమండలి తుఫాన్ బాధితుల సహాయనిధికి రు. 10 వేలు విరాళము ఇచ్చారు. మధుర సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకువారు రు. 10 వేలు ఇచ్చారు. ఇంతవరకు ఈనిధికి వచ్చిన మొత్తం రు 6 లక్షలు దాటింది.

బ్రిటిష్ టోరీపార్టీకి కొత్త అధ్యక్షుడు

లండన్, జనవరి 21: బ్రిటిష్ కన్సర్వేటివ్‌పార్టీకి శ్రీ బడ్జర్డ్ డంకన్ కొత్త అధ్యక్షుడుగా నియోగింపబడినారు. ప్రస్తుతం అధ్యక్షుడుగనున్న [illegible] ఈయన నియమితులవుతున్నారు.



ఆదివారి సాయిబాబానగర్‌లో ప్రాథమిక పాఠశాల కట్టడపు నిర్మాణమునకు 15 వేల ఖరీదుచేయు భూమిని శ్రీ హెచ్. సి. మాణిక్యరెడ్డిగారు దానమిచ్చారు. దానపత్రాన్ని ఆదోని మునిసిపల్ కమీషనరు శ్రీ ఎస్. పి. రంగనాయకులుగారికి సమర్పించారు.

మద్రాసులో చలన చిత్రోత్సవం

మద్రాసు, జనవరి 21: ప్రపంచ చలన చిత్రోత్సవం సందర్భంలో రేపట్నించి నగరంలోని ఐదు థియేటర్లతో వారం రోజులపాటు 70 చిత్రాలు ప్రదర్శించబడుతాయి. శాంతి థియేటరులో రేపు సాయింత్రం ఈ ఉత్సవానికి గవర్నరు ప్రారంభం చేస్తారు. కథా చిత్రాలు, డాక్యుమెంటరీలు అన్నీ చూపిస్తారు.

ఉత్సవ నిర్వహణ సంఘ కార్యదర్శి, ఫిలిం సెన్సారుబోర్డు ప్రాంతీయ అధికారి. అయిన శ్రీ కపిల కాశీపతి నేడు విలేకరుల గోష్ఠిలో ఈ విషయం వెల్లడించారు. బ్రిటిష్, కెనెడియన్, ఫ్రెంచి, జాపనీస్ ప్రతినిధులు పలువురు నగరానికి రేపు రావున్నారని, మరో 24 మంది 25 న వస్తారని చెప్పారు. 25సాయింత్రం ప్రతినిధుల గౌరవార్థం శారదా స్టూడియోస్‌లో అల్పాహారవిందు ఏర్పాటు చేస్తారు. 26 ఉదయం మద్రాసు ఫిలిం సొసైటీతో గోష్ఠి జరుగుతుంది. ఏ. వి. ఎం. స్టూడియోస్‌ను కూడా ప్రతినిధులు సందర్శిస్తారని, 27 న మహాబలిపురం వెడతారని వివరించారు. అందరూ 28 ఉదయం బొంబాయికి తిరిగి వెడతారు.

కీ॥ శే॥ గోవిందమ్మ

మద్రాసు, జనవరి 22:

సుప్రసిద్ధ చలన చిత్ర నిర్మాత శ్రీమతి లక్ష్మీరాజ్యంగారి తల్లి శ్రీమతి గోవిందమ్మ స్వర్గస్థులైన సందర్భంలో జరిగిన పెద్ద కర్మ (20-1-65) వారి స్వగృహంలో జరుపబడినది. సినిమానటులైన నడ్డమూరి నిత్యానాథంగారిచే 'జానపద కల్యాణం', హరికథ నుప్రసిద్ధ బుర్రకథ కథకులైన శ్రీ నాజర్‌చే 'పల్నాటి యుద్ధం' బుర్రకథ చెప్పబడినది.

ఆ సందర్భంలో, తమ తల్లిగారి జ్ఞాపకార్థం నాజర్ బుర్రకథ దళానికి శ్రీమతి లక్ష్మీరాజ్యం రు. 1116లు విరాళమొసగినారు.

భాండ్య, జనవరి 21: నేడిక్కడ ఆరవ చివరి హాకీ టెస్ట్ పోటీలో భారత్, ఫ్రాన్సును 3-0 గోలులతో ఓడించింది. సెంటర్ బెల్ట్ హాఫ్ బ్యాక్ తివారీ ఒంగోలు సాధించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు; ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం, జనవరి 24

హైదరాబాదు - ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 (విజయవాడనుండి రిలే) 7-15 సంకీర్తనం 7-30 (విజయవాడనుండి రిలే) 7-45 ఓంకారనాథ్ ఠాకూర్ 8-15 లలిత సంగీతం 8-30 మరాఠీ శ్రోతలకు 9-00 బచ్చోంకే లియే 9-30 కన్నడ శ్రోతలకు 10-00 సంగీత నాటిక (హిందీ).

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 2-00 ప్రాదేశిక సంగం సంగీత్ 2-20 బాలవినోదం 3-00 రేపటి మనిషి నాటిక.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-20 బి వరె 7-15 బి వరె 7-30 నగరవాణి 8-15 చిత్రసీమ 8-45 ప్రసంగం (ఉర్దూ) 9-30 జానకి అయ్యర్: తుమ్రి గాయకి (తెలుగు).

హైదరాబాదు - బి

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ వరె 9-30 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వరె 2-10 ఎస్. రాధాకృష్ణ నాయుడు: క్లారినెట్ 2-20 ఎ వరె

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె 6-20 (గామస్థుల కార్యక్రమం 8-55 ఎ వరె 9-15 (ఢిల్లీ నుండి రిలే) 10-30 ఎ వరె 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-45 భక్తి రంజని 7-30 అమరవాణి 7-45 సుబ్బ సంగీత్: మధుర మణి అయ్యర్ 8-15 (పాంజలి 8-30 పాంపట్టి.

మ. 12-30 సుందరవల్లి సూర్యనారాయణమూర్తి: క్లారినెట్ 1-00 (హైదరాబాద్‌నుండి రిలే) 3-00 హైదరాబాద్‌వరె.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 నిజామూరి లక్ష్మి 9-30 రాగదరం 9-45 లలిత సంగీతం: వి. సరళ 10-00 సుందరవల్లి సూర్యనారాయణ మూర్తి: క్లారినెట్ 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 7-00 తుది స్పాడల్‌గర్ 7-30 చిత్రగానం 8-00 మధురగీతము 8-15 ఎస్. వరసింహులు.

మ॥ 12-30 కీర్తనమాల 1-00 హిందుస్థానీ సంగీతం 1-30 గానమంజరి 1-50 గీతమంజరి 2-10 మెల్లిశై 2-25 ఆండాళ్ వరసి: పాన్ 3-00 నాటిక (తెలుగు).

6-20 (గామస్థులకు (తమిళం) [illegible] పిట్టిబాబు: వీణ 8-00 [illegible] సి. దేశికన్ 9-00 సి. ఎస్. కృష్ణయ్యర్ 9-30 రూపకం (తమిళం) 9-45 [illegible] మృదంగ 10-30 (వసారసమాప్తి. జనగణమన.

మద్రాస్-బి

(211.3, 60,98 మీటర్లు)

ఉ॥ 6-45 ఎ వరె 7-15 [illegible] మంజరి 7-30 వయోలిన్: నిలయ విద్వాంసుడు 8-15 ఎ వరె

(211.3 41.90 మీటర్లు)

మ॥ 10-45 అటవిడుపు 11-30 కథా రంగం 12-00 హామాశె 12-30 (తిరుచ్చినుండి రిలే) 1-00 వాద్యగోష్ఠి 1-40 గీతమంజరి 2-00 మధుర గీతం 2-10 పాపామణి 3-00 తిరుచ్చి వరె

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరె 6-35 తిరువట్టూర్ పెన్నూర్ 7-15 క్లారినెట్ 7-30 ప్రసంగం (తమిళం) 7-45 ఎ వరె 8-30 బాపా కృష్ణమూర్తి: వీణ 9-30 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి.

క్రీడాంగణం

ఉస్మానియాకు భారత టెన్నిస్ టైటిల్

అణ్ణామలైనగర్, జనవరి 21: ఉస్మానియా, ఢిల్లీని సరాసరి మ్యాచీలలో సరాసరి గేములలో ఓడించి అఖిల భారత అంతర్విశ్వవిద్యాలయ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌ను గెలుచుకున్నది.

ఫలితములు:

ఎస్. ఎస్. మిశ్రా (ఉస్మానియా) యస్‌రాయ్ (ఢిల్లీ) 6-2, 6-1 గేములు, కె. ఎస్. ఎస్. మిశ్రా (ఉస్మానియా) జిత్ (గెనల్ (ఢిల్లీ) 6-3, 6-[illegible].

మిశ్రా సోదరులు: రాయ్, (గెనల్ 6-2 6-4.

అణ్ణామలై విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ క్రీడోత్సవం

హైదరాబాద్, జనవరి 21: 1964-65 ఆంధ్రప్రదేశ్ క్రీడోత్సవంలో సుబ్రహ్మణ్య క్రీడామండలి ఫిబ్రవరి తొమ్మిదవతేదీ నుంచి 14 వ తేదీవరకు జరుగుతుంది.

వెయిట్ లిఫ్టర్ ఎన్. ఏ. రావు ప్రజ్ఞ

హైదరాబాద్, జనవరి 21: నేడు సికిందరాబాద్‌లో అంతరరైల్వే వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో సెంట్రల్ రైల్వేకు చెందిన ఎన్. ఏ. రావు మిడిల్ వెయిట్ తరగతిలో పోటీచేసి మూడురీతులలోను కలిపి 790 పౌనుల బరువు ఎత్తి రైల్వే రికార్డును (775 పౌనులు) అధిగమించారు. క్లీన్ అండ్ జెర్క్ రీతిలో 310 పౌనులు, (జర్క్ రీతిలో 250 పౌనులు ఎత్తి కొత్త రైల్వే ప్రమాణాలు స్థాపించారుకూడా. మిడిల్ వెయిట్ తరగతిలో అయనే ప్రథముడుగా వచ్చినారు.

రెండవరోజు పోటీలో ముగింపునకికి వచ్చిన రైల్వే 30 పాయింట్లు, సెంట్రల్, అగ్నేయ రైల్వేలు చెరి 22 పాయింట్లు, దక్షిణరైల్వే 19 పాయింట్లు సంపాదించి వున్నవి.

చీరాలలో చెడుగుడు పోటీలు

పొన్నూరుజట్టు గెలుపు

చీరాల, జనవరి 19: వడ్డి పుల్లయ్య నాయుడు మెమోరియల్ అఖిలభారత చెడుగుడు పోటీలు 16న జయప్రదంగా ముగిసినవి. గత 5వ తేదీనుండి జరిగిన ఈ పోటీలలో ఆంధ్రదేశంలో 25వ ప్రాంతాలనుండిన ప్రముఖ ఆటగాళ్ళుపాల్గొన్నారు. మొత్తం 89 టీములు పాల్గొన్నవి. శ్రీయుతులు శంకరరావు, పుటాటా వాగేశ్వరరావు, బుర్రా నాగేశ్వరరావు, సంగీతరావు, అనాదు, మోపర్రు వెంకటేశ్వర్లు, కూరిపుగాడిదత్యం' కేసు, సన్నా సోమయ్య, అబ్దుల్‌ఖాదర్, విలూరుసాంబయ్య, రంగారావు, ఆమంచి కోటేశ్వరరావులాంటి ప్రముఖ ఆటగాళ్ళుందరూ ఆడారు.

చివరి నాలుగుటీములు:— శ్రీ వెంకటేశ్వర మెమోరియల్, పొన్నూరు; బాపట్లకుర్రాడ్. సెక్యుస్టార్స్-చీరాల, సదరన్‌రైల్వే-మద్రాస్, టీములు రిజర్వుపద్ధతిపై ఆడించబడినవి. వరుసగా మూడు టీములనుఓడించి పొన్నూరు వెంకటేశ్వర మెమోరియల్ విజయాన్ని సాధించారు. రెండుటీములను ఓడించి రైల్వే టీము రన్నర్స్‌గా నిలిచింది.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 22:

"జి. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ" ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	100/105
2. పసుపు జొన్నలు	68/72
3. పచ్చ జొన్నలు	58/66
4. పనుపు	148/168
5. కందులు	100/105
6. ఎర్రకందులు (చిన్నవి)	90/94
7. పెసలు	85/90
8. మినుములు	65/74
9. అలసంలు	
10. శనగలు	164/168
11. ఉలవలు	54/57
12. తెల్లనువ్వు	46/58
13. మిర్చి	180/220
14. చింతపండు	85/116
15. ఉల్లిగడ్డ	13/21.50
16. గోధుమలు	
17. ఎర్రగోధుమలు	
18. మక్కగోధుమలు	
19. కుసుమలు	90/92
20. నువ్వులు	150/185
21. ఇలాతి పలుకు చిన్నది	100/106
22. ఇలాతి పప్పు: పెద్దది	138/140
23. ఆముదాలు	89/92
24. పత్తి గింజలు	59/60
25. మంచిమాని	
26. పెద్ద కందిపప్పు	150
27. చిన్న కందిపప్పు	140
28. మినపపప్పు	96
29. పెసరపప్పు	134
30. శనగపప్పు	
31. పరిశుభ్రపప్పు	125/148
32. లంక పప్పు	
33. ధనియాలు	125/155
34. ఇలాతికాయ	95/100

వెండి మార్కెట్

హైదరాబాద్, జనవరి 22: పమ్మదాల రామలింగారావు చంద్రయ్య వెండి బంగారపు వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు: 43080.

1. వెండి 1 కిలోగ్రాము: రు. 269—00
2. వెండి 10 గ్రాములు రు. 2—72

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జనవరి 22:

వెండి-కిలోగ్రాం	రు. 276.00
వెండి చిల్లరధర 10 గ్రాములకు	రు. 2.77
స్వదేశిక ((ద్రావక) వెండి (12 కి.గ్రా.)	రు. 265.00
చిల్లరధర	రు. 2—70

వేరుశనగ నూనె

మద్రాస గిడ్డంగివద్ద చిల్లరగా 100 కిలోగ్రాములకు రెడి రు. 225-00

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాం

ఆముదం
100 కిలో[illegible]
తిరువత్తూరు
రాబడుం.
(—)72
సీన్
దుకనగా అది
జయపును

25 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం - హైదరాబాద్

డిసెంబరు 30 నుంచి 1965 ఫిబ్రవరి 10 వరకు

(రజితోత్సవ సంవత్సరం 1938 - 1965)

హైదరాబాద్ ప్రదర్శన సంఘంవారు అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం రజితోత్సవమును జరుపుతున్నారు. పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో చేతి పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు, గ్రామీణ పరిశ్రమలను పునరుద్ధరించి, ప్రోత్సహించి, స్థాపించుటకు పారిశ్రామిక ఆర్థికాభివృద్ధి వాతావరణమును సృష్టించడానికిగాను ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని కొందరు యువకులు ఉత్సాహవంతులైన పట్టభద్రులు 1938 లో ఈ ప్రదర్శనమును ప్రారంభించారు.

నుమాయిస్-యె-మన్నుఅత్-యె-ముల్కీలో పాల్గొనుటకు సభ్యులను కావ్వాసు చేయడానికి పెట్రోలు ఖర్చుక్రింద రు. 2-8-0 లతో ప్రారంభమైన నిరాడంబరమైన ఈ యత్నం బ్రహ్మాండమైన కార్యక్రమముగా మారింది. చిన్న విత్తనము మహా వృక్షమైంది. దూరదృష్టిగల ఆ యువకుల కృషి పూర్తిగా ఫలించింది. హైదరాబాద్ రాష్ట్రానికి పరిమితమై వందశాలలలో ప్రారంభమైన ప్రదర్శనము ఈనాడు, దేశము నలుమూలలనుంచి వచ్చిన 1300 ప్రదర్శన శాలలతో సర్వార్థ ప్రదర్శనముగా రూపొందింది.

ప్రదర్శనమును నేడు భారతదేశ వస్తువులకు పెద్ద దుకాణమని చెప్పవచ్చు. చేతి వృత్తులుగాక దీనిలో భారీ పరిశ్రమలు, పెద్ద, చిన్న, మధ్యరకము పరిశ్రమలు, కుటీర పరిశ్రమలను చూడవచ్చు. తమ తమ వస్తువులను ప్రదర్శించుకొనుటకు విక్రయాలను పెంపొందించుకొనుటకు యీ ప్రదర్శనము అవకాశముగా వుంటున్నది.

1938 లో ఉస్మానియా పట్టభద్రుల యువక బృందము ఒకటి పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో ఆర్థిక పరిశీలన జరిపించి దీని సంకల్పించారు. ఈ కార్యక్రమం నిర్వహణ భర్తుల మిత్తము ప్రదర్శనము నిర్వహించాలని ఆలోచన కలిగింది వారికి.

ఒక రోజున ఉస్మానియా పట్టభద్రుల సంఘం కార్యాలయంలో శ్రీ మహమ్మదాలీ ఖాన్, రాజా గురుదాస్, జాగీర్దార్, శ్రీ మహమ్మద్ అలీ యం. ఏ. ఉస్మానియా విశ్వ విద్యాలయం సిటీ కాలేజి లెక్చరర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అసిస్టెంటు అప్రైజర్, కలెక్టరు శ్రీ శరర్జీ, శ్రీ ప్రేంజీ లాల్జీ, హైదరాబాద్ కార్పొరేషన్ అసిస్టెంటు కమిషనర్ శ్రీ మహమ్మద్ సరూ ఖ్, హెచ. ఎస్, డాక్టరు మహమ్మదు గౌసులు మహా వేత్తైనప్పుడు రాష్ట్రంలో ఆర్థిక వికాసానికుగాను సంఘానికి కావల సిన ధన సేకరణ గూర్చి అనేక సూచనలు పరిశీలించబడినవి. పబ్లిక్ గార్డెన్సులో వైజాం రజితోత్సవము ప్రదర్శనమునకుగాను నిర్మించి ఇంకా చెప్పి వేయకుండా ఉనుశాలలను వినియోగించి మరొక ప్రదర్శనమును తక్కువ ఖర్చుతో నిర్వహించి అవసరమైన నిధిని సేకరించవచ్చునే ఆలోచన లెక్చరర్ మహమ్మదుకి తట్టింది. బారిస్టరు శ్రీ అక్బర్ అలీఖాన్ ద్వారా అప్పట్లో హైదరాబాద్ రాష్ట్ర ప్రధానమంత్రిగావున్న సర్ అక్బర్ హైదరీకి తెలియజేయగా ఉస్మానియా పట్టభద్రుల మహాసభతోపాటు జరిగిన ప్రదర్శనమును ప్రారంభించుటను వెంటనే అంగీకరించారు. ప్రదర్శనము నిర్వహించడానికిగాను ఉస్మానియా పట్టభద్రుల సంఘం తాలూకు ఆర్థిక సంఘంవారు ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన సంఘానికి ఉస్మానియా విశ్వ విద్యాలయం నగర కళాశాల లెక్చరర్ శ్రీ మహమ్మద్ అలీని ప్రథమ అధ్యక్షులుగాను, శ్రీ శంకర్జీని ప్రథమ కార్యదర్శిగాను ఎన్నుకొనారు. శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ బార్-ఎట్-లా, రాజా గురుదాస్, శ్రీ ప్రేంజీ లాల్జీ, శ్రీ మహమ్మద్ ఖురేషీ, హెచ. సి. ఎస్. శ్రీ అబ్దుల్‌రహీం, శ్రీ ఖాజాబాబీది, అహమ్మద్ ప్రదర్శన సంఘం ఇతర సభ్యులుగా ఉనారు. శ్రీ ఖాజాబాబీది మొదటి ప్రదర్శనానికి పథకమును, ప్రాస్పెక్టస్‌ను తయారు చేశారు.

1348 ఫసలికి సరిదాపైన 1938 అక్టోబరులో పబ్లిక్ గార్డెన్సులో వందల శాలలతో హైదరాబాదులో ప్రారంభమైన ప్రథమ పారిశ్రామిక ప్రదర్శనమును సర్ అక్బర్ హైదరీ ప్రారంభించి యువ పట్టభద్రుల కృషిని ప్రశంసించారు. ఆ రోజుల్లో హైదరాబాద్ మునిసిపల్ కమిషనరుగావున్న ప్రస్తుతపు గుజరాతు గవర్నరు నవాబ్ షెంబాదీ నవాబ్ జంగ్ బహదూర్ ప్రదర్శనం ప్రాంతములో పరిశుభ్రతమునకు పెట్టబడిన పంపు కొత్తగా అర్పడిన సంఘానికి అడుకునారు. శ్రీ ప్రేంజీ వరపలిని వినియోగించి శాలల నిర్మాణమునకు కంట్రాక్టరు సేవను సంపాదించారు. అనేక పరిమితులు ఉనా ప్రదర్శనము ప్రజల మనస్సుకు హత్తుకునుది. పది రోజులు నిరవధిక ప్రదర్శనము ద్వారా ఖర్చుపోను ప్రదర్శనము సంఘానికి రు. 4,000 లు మిగిలాయి. అవిధంగా లభించిన ప్రోత్సాహం ఫలితముగా ప్రతి ఏటా ప్రదర్శనమును నిర్వహించాలనే కుతూహలం ప్రదర్శన సంఘానికి కలిగింది.

రెండవ ముల్కీనుమాయిష్ (ప్రదర్శనం) భారీ ఎత్తున నిర్వహించబడింది. వైజాం పంపుర్యించి ప్రతి సంవత్సరము ప్రదర్శనమును నిర్వహించవలసిందిగా సలహా ఇవ్వడమేగాక 1941 నుండి 1946 వరకు ప్రదర్శనమును వారే ప్రారంభిస్తూ ఉండేవారు. 1943 లో శ్రీ అహమ్మద్ మొహిద్దీన్, ప్రస్తుతము భారత ప్రభుత్వంలో ఉప మంత్రి. అప్పుడు పరిశ్రమల డైరెక్టరుగా ఉండేవారు. ఆయన ప్రదర్శన సంఘమును హైదరాబాద్ కంపెనీల చట్టము 26 వ సూత్రముక్రింద (ప్రత్యేకాపేక్షి కని వంటిణీ సంస్థగా రిజిస్టరు చేయించారు. మరల 1956 లో భారత కంపెనీల చట్టము క్రింద రిజిస్టరు చేయబడింది. 1947-48 సంవత్సరాలలో రాష్ట్రంలో పరిస్థితులు, స్థిరముగా ఉన్నందున ప్రదర్శనమును నిర్వహించుటకు వీలుపడలేదు. 1949 లో ప్రదర్శనముయొక్క ప్రమాణమును, స్వభావమును విస్తృతముచేసి దానికి అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం అని నామకరణం చేయబడింది. అప్పుడు గవర్నరు జనరలుగా వున్న శ్రీ సి. రాజగోపాలాచారి ప్రారంభోత్సవము చేశారు. మొట్ట మొదటి ముల్కీ నుమాయిష్ (ప్రదర్శనమునకు కార్యదర్శిగా ఉండిన శ్రీ శంకర్జీయే మరల మొదటి అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనానికి కూడా కార్యదర్శిగా ఎన్నిక అవడము సంతోషకరమైన సంగతి. శ్రీ యస్. ఎస్. గుప్తా అధ్యక్షులుగా ఉండేవారు.

అభివృద్ధి

పబ్లిక్ గార్డెన్సులో ప్రారంభమైన ప్రదర్శనానికి అశ్వత్థం దాదాపుదాన 1946 లో అప్పట్లో హైదరాబాద్ ప్రధానమంత్రిగా ఉండిన సర్ వీరాజ్ ఇమ్మాయిల్ దానిని ప్రస్తుతపు 36 ఎకరాల స్థలానికి మార్చారు. మొట్టమొదటి ప్రదర్శనమును 50 వేల మంది సందర్శించారు. లక్ష రూపాయల వ్యాపారం జరిగింది. క్రమంగా వృద్ధిఅయి ఇప్పుడు 40 రోజులపాటు జరిగే ప్రదర్శనమును 15 లక్షల మంది చూస్తున్నారు. కోటి రూపాయలకు పైగా వ్యాపారం జరుగుతోంది. ఈ సందర్శకులలో తోటల ప్రదర్శనం, పశు ప్రదర్శనం, కుక్కలు, కోళ్ల ప్రదర్శనాలు. కళాకారుల పోటీ, ఉత్తమ పరిశోధనకు బహుమతి, పారిశ్రామిక గోష్ఠులు మొదలైనవి ఏర్పాటు చేయబడుతున్నాయి. స్త్రీలకులకు, పురుషులకు అటల పోటీలు, జాతీయ ఆటలాంధ్రము అప్పటినుంచి దక్షిణ భారత బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీ నిర్వహించబడుతున్నాయి.

వివిధ శాఖలు

ప్రదర్శన సంఘం ప్రస్తుతము కమలా నెహ్రూ బాలికల పాలిటెక్నిక్‌ను, వనితా మహా విద్యాలయం అనే రెండు విద్యా సంస్థలను నిర్వహిస్తోంది. భారత దేశములో ప్రథమంగా బాలికలకు పాలిటెక్నిక్ స్థాపించిన కీర్తి ప్రదర్శన సంఘానికే దక్కింది. ఈ సంవత్సరం ప్రదర్శనమును భారత ప్రభుత్వ దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రారంభించారు.

దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాచే ప్రారంభించబడిన రజతోత్సవమును 25 వ పారిశ్రామిక ప్రదర్శనమును ప్రదర్శన సంఘం అభివృద్ధిని చూడగల్గడము సంస్థాపక సభ్యులకు, పోషకులకు, శ్రేయోభిలాషులకు సంతోషించవలసిన పనుయం ఇది.

డాక్టరు ఎం. చెన్నారెడ్డి, శ్రీమార్ అహమ్మదుల్లాఖాన్, శ్రీ అక్బర్ అలీఖాన్, శ్రీ ఎల్. ఎన్. గుప్తా, శ్రీ పేంజీలాల్జీ, శ్రీ మహమ్మద్ ఫరూక్, డాక్టర్ మహమ్మద్ గౌస్, శ్రీ రాజాగురుదాస్, శ్రీ మహమ్మదాలీ ఖాన్, శ్రీ అబ్దుల్ హీం ఇంకా తదితర స్థానిక సభ్యులు ఈనాడు ఇంత పెద్దగా పెరిగిన సంస్థ చరిత్రను సింహావలోకనము చేసుకొని సంతోషిస్తున్నారు. వారి నాయకత్వము ప్రాత్సాహముక్రింద ప్రదర్శనము వృద్ధిఅయి ఆ సంవత్సరాని కా సంవత్సరము ప్రజాదరణను అధికముగా పొందుతూవుంటోంది. ప్రదర్శనమునకు శ్రీ శంకర్జీ వారి మిత్రులు ఏకాగ్రకృషి, పనిలో శ్రద్ధ జనాన్ముగా మారింది. రు. 2-8-0 ల పెట్టుబడితోను, కొంతమంది కార్యకర్తల కార్యదీక్షతో ప్రారంభమైన ప్రదర్శనములో ఈనాడు 1300 శాలలేగాక రెండు విద్యా సంస్థలు—కమలానెహ్రూ బాలికల పాలిటెక్నిక్, వనితా మహా విద్యాలయం—నడుపబడుతున్నవి. ప్రదర్శనము ప్రారంభమైనప్పుడు ఉన్న వ్యక్తులకు ఈనాటికి సంబంధము ఉంటూ ప్రదర్శనము ప్రభోధాత్మకము మరియ ప్రచారములోకి రావడానికి వారి సేవ ఉత్సాహము లభిస్తూండడము సంతోషించదగిన విషయం.

ప్రస్తుత ఆశయములు

పాఠాలు ఫ్యాక్టరీలో ఉత్పత్తిని అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని పృష్ఠించి సాంఘిక, ఆర్థిక వ్యత్యాసాలు తక్కువగా ఉండే సమాజ నిర్మాణము కోసము, ఆర్థిక, పారిశ్రామిక, పాంచిక, సాంస్కృతిక, విద్యా పునర్నిర్మాణమునకు ఈ రజితోత్సవముల సందర్భమున ప్రదర్శన సంఘం పునః ప్రతిజ్ఞ తీసుకుంటున్నది.

కృతజ్ఞత

ఈ సందర్భంతో సన్నిహిత సంబంధము ఉండిఈనాడు మన మధ్యలేని వారికి శ్రద్ధాంజలి సమర్పిస్తుకుంటున్నాము.

భారత రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవంనాడు జాతీయనృత్యాలు ప్రదర్శించడానికై వచ్చిన ఈశాన్య సరిహద్దుప్రాంతం (నీఫా) జానపదనర్తకబృందం విడిదికి ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి 19 వ తేదీన వెళ్లారు. జానపదనృత్యసామగ్రిని ఆయన ధరించడం ఈ చిత్రంలో చూడవచ్చు.

క్షయ ఆసుపత్రుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహాయం

డాక్టర్ సుశీలా నయ్యార్ ప్రకటన: రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వినియోగించుకోలేదని వివరణ

నెల్లూరు, జనవరి 22:

సరిఅయిన ఆహారంలేక అవ్వటికే నీరసించిన బీదవాడి రక్తం కొనడం అన్యాయమని పేర్కొంటూ, 45 సంవత్సరాలలోపు వయసుకల స్త్రీ, పురుషులు స్వచ్ఛంద రక్తదానం చేయాలని కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ నిన్న ఇక్కడి విజ్ఞప్తి చేశారు.

తమ అప్పులకే రక్తం ఎక్కించనవసిన అవసరం ఏర్పడినవేళలో ఉపయోగపడేందుకై రక్తపు బ్యాంకులద్వారా ముందుగానే సొమ్మని ఏర్పరుచుకోవలసిందని. దీనిని విశేషంగా వ్యాప్తిలోకి కొనిరావలసిందనికూడా అమె విజ్ఞప్తి చేశారు.

నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి ఆధ్వర్యాన ఉన్న క్షయ ఆదిశర లోమ్ముమాధుల అనుమతి 12 వ వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ, బ్లడ్ బ్యాంకుల నిర్వహణలో ఈ నూతన దృక్పథాన్ని డాక్టర్ సుశీలానయ్యర్ సూచించారు.

అనుమతి సమీపంలోనే చికిత్సపొందినవారి పునరావాస కేంద్రానికి అమె శంకుస్థాపనోత్సవం జరిపారు. ఈ అనుమతి పురోగతిని వివరించే పంపికను అమె ఆవిష్కరించారు.

ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి కమిటీ స్థానిక శాఖ సంయుక్త అధ్యక్షుడు శ్రీ తిక్కవరపు రామిరెడ్డి, రాష్ట్రవైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ భాటియ, నెల్లూరు క్షయవ్యాధి అనుమతి ప్రధానాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రభృతులు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రికి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంలోనే అనుమతిలో బ్లడ్‌బ్యాంక్‌కు శ్రీ దెబవాడ గోపాలరెడ్డి, మోపూరుకు చెందిన ఆర్. కె. ధర్మసంస్థ వారి తోడ్పాటుతో నెలకొల్పిన 12 పడకల వార్డుకు రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ శివరామ ప్రసాద్, బాలలవార్డుకు డాక్టర్ సుశీలా నయ్యర్, స్వర్గీయ యస్. మహబూబ్‌ఖాన్ స్మారకార్థం నెలకొల్పిన మరో 14 పడకల వార్డుకు రాష్ట్ర పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవాలు జరిపారు.

శ్రీ తిక్కవరపు రామిరెడ్డి స్వాగతోపన్యాసానంతరం, డాక్టర్ రామచంద్రారెడ్డి సందేశాలు చదివారు. అనుమతి కమిటీ సంయుక్త కార్యదర్శి శ్రీ విశ్వనాథరావు నివేదికను సమర్పిస్తూ 1952 లో 44 పడకలకు అనుమతి క్రమాభివృద్ధి వివరించారు. సిబ్బందికి నివాస గృహాలు, ఇళ్లకుపోయి రోగులకు చికిత్సచేసే నిమిత్తం మరికొంతమంది డాక్టర్లు శస్త్ర చికిత్సకు ఏర్పాట్లు, అనుమతి భవనంలో కొన్ని స్వల్ప మార్పులు తక్షణావసరాలుగా అయిన పేర్కొన్నారు.

డాక్టర్ రామచంద్రారెడ్డి అనుమతి నిర్వహణనుగూర్చి సమగ్రంగా వివరించారు.

ఈ అనుమతి భవనాలలో అధికభాగం నిర్మాణానికి దోహదమిచ్చిన నెల్లూరుజిల్లా ప్రజల ఔదార్యాన్ని డాక్టర్ సుశీలానయ్యర్ ప్రశంసించారు. ఇళ్లలోనేవుంటి రోగులకు చికిత్సచేసే పద్ధతి విజయవంతమైనందున క్షయ వ్యాధి అనుమతులు శస్త్రచికిత్స కేసులపైనే కేంద్రీకరించి కృషిచేయాలని, అనుమతులలోనే ఉంచి చికిత్స చేయవలసిన అవశ్యకతల ప్రమాదకరమైనవి కేసులనే అనుమతులలో చేపట్టాలని అమె అన్నారు. ప్రతిజిల్లాలోను క్షయవ్యాధి నిరోధక కేంద్రాల స్థాపన అవసరమని అమె అన్నారు. ఈ కేంద్రాలద్వారా రోగులకు వారి ఇళ్లలోనేవుంటి చికిత్స చేయవచ్చునని అమె అన్నారు.

ఎక్స్-రే చికిత్స పరికరాలను, మందులను సమకూర్చడమేకాక భవన నిర్మాణం మొదటగా గల ఖర్చులలోకూడా నాలుగింట మూడు వంతులు కేంద్రప్రభుత్వమే భరిస్తున్నదని అమె అన్నారు. మూడుజిల్లాలలో మాత్రమే క్షయవ్యాధి చికిత్సాకేంద్రాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయనీ, కేంద్ర సహాయసదుపాయాన్ని రాష్ట్రప్రభుత్వం ఉపయోగించుకోకపోవడం దురదృష్టకరమనీ అమె అన్నారు. తృతీయ ప్రణాళికాంతానికైనా రాష్ట్రంలోని 20 జిల్లాలలో 10 జిల్లాలలోని క్షయవ్యాధి చికిత్సా కేంద్రాలను పెంపొందించడం జరగగల్గునని ఆశాభావాన్ని అమె వ్యక్తపరిచారు.

కనీసం ఒక సంవత్సరంపాటైనా సందు పట్టేదాకా చికిత్స కొనసాగించడం అవసరమని పేర్కొంటూ మధ్యలో ఆపివేసినట్లయితే మందులు పనిచేయని స్థితి ఏర్పడుతుందనీ, అందుచేత చికిత్స కొనసాగించవలసిందని అమె డాక్టర్లకు, క్షయవ్యాధి నిర్మూలనోద్యమ నిర్వాహకులకు విజ్ఞప్తిచేశారు.

క్షయవ్యాధిని ప్రారంభదశలోనే నిర్ధారణ చేయడం అవసరమనీ పిల్లలకు వ్యాధిసోకుండా నివారించే నిమిత్తం పాఠశాలలోని ఆధ్యాపకులకు క్షయవ్యాధి ఉన్నదీ లేదీ పరీక్షించి నిర్ధారణ చేయాలని అమె సూచించారు.

పునరావాస కేంద్రాలలో శిక్షణ ఇచ్చే వృత్తుల్యద్వారా జీవనోపాధి ఏర్పడడం అసాధ్యమనీ అందుచేత వాటి ఉపయుక్తత అపోహ అనీ, రోగులకు చికిత్సానంతరం, వ్యయసాధ్యం, పరిశ్రమలవంటి వాటిలో తమ పనులుచేయడానికి నియమించాలనీ, దీనికి ప్రజాసహకారం అవసరమనీ అమె అన్నారు.

కుష్ఠురోగులకు ఇళ్లలోనే ఉంచి చికిత్స చేసేపద్ధతి ఫలప్రదమైనందున దానిని అనుసరించాలని. దేశంలోని కుష్ఠురోగులలో 50 శాతంమేరకు ఆంధ్ర మద్రాసురాష్ట్రాలలో ఉన్నారనీ, అందుచేత ఈ ప్రాంతాలలో ఈ వ్యాధి చికిత్సకు అధికంగా సౌకర్యాలను కల్పించడం అవసరమని స్వచ్ఛందచేసేవా సంస్థలని కూడా ఈ ప్రాంతంలోనే కేంద్రీకరించి కృషి చేయాలని అమె సూచించారు.

రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ (సమాంతరమైన) మార్చినెలలోగా రాష్ట్రంలోని మరి రెండుజిల్లాలలో క్షయవ్యాధి అనుమతులను అభివృద్ధి చేయడం జరుగుతుందనీ, వాలుగవ ప్రణాళికలో పిల్లల నన్నిటిని అభివృద్ధి చేయగలమనీ, క్షయవ్యాధి నిర్మూలనా కార్యక్రమ నిర్వహణకై ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించాలనే యోచన ఉన్నట్లు ఆయన వివరించారు.

క్షయవ్యాధి అనుమతి స్థానికై శ్రీ తిక్కవరపు రామిరెడ్డి, ఇతరులు సరిగా సమకూర్చడంవల్ల శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పార్లమెంటు సభ్యులు వెల్లూరు సమీపంలో తమ ప్రదేశంలో అనుమతిని నెలకొల్పుటకై ఆ విరాళాన్ని ప్రభుత్వానికి అందజేయనిందిగా కోరారు.

వెల్లూరులోని క్షయవ్యాధి అనుమతి రాష్ట్రంలోకెల్లా పెద్దదిగా రూపొందగలదని నరకు అధ్యక్షత వహించిన శ్రీ దెబవాడ గోపాలరెడ్డి ఆశాభావం ప్రకటించారు. శ్రీ అర్. యల్. రెడ్డి వందన సమర్పణ చేశారు.

స్థానిక పారిమో (శిశు పక్షపాత) అనుమతిని సందర్శించిన సందర్భంలో ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్‌కు కొత్త వైద్య కళాశాలలు అవసరంలేదనీ, వాటి ద్వారా ఉన్న వాటిని అభివృద్ధి చేయ అవసరమనీ, డాక్టర్ సుశీలానయ్యర్ అన్నారు. వైద్యవిద్య ప్రమాణాలకు పెంపొందించాలనీ, అగ్రస్థాయికి చెందిన అభ్యాసకులు, పరిశోధన సౌకర్యాలు, ఇతరత్రా సదుపాయాలుకల అనుమతులద్వారా వైద్య శిక్షణా సదుపాయాల అభివృద్ధి అవసరమని అమె అన్నారు.

పోలియో అనుమతి డాక్టరైన శ్రీయుతులు పి. వి. రామచంద్రారెడ్డి, జె. శేషారెడ్డి, రమణారెడ్డి, శ్రీమతి పి. రాజ్యలక్ష్మి (అనుమతి బాధ్యతదార్లు), అదితర సిబ్బంది శ్రీమతి సుశీలానయ్యర్‌కు స్వాగతమిచ్చారు. కేంద్ర ఆరోగ్యమంత్రికి స్వాగతం చెబుతూ శ్రీ పి. వి రామచంద్రారెడ్డి అమె రాజ్యదీక్షను సేవాతత్పరతలను ప్రశంసించారు. శ్రీమతి సుశీలానయ్యర్‌కు సమాధానం చెబుతూ, దేశాభివృద్ధి సాధనకు తోడ్పడ మేధాసంపద శరీరదార్ఢ్యాల కలవారుగా ప్రజలను రూపొందించడంపై కేంద్రీకరించి కృషి చేయవలసిన అగత్యం ఉన్నదని పేర్కొన్నారు ప్రజారోగ్య రంగంలో రాజకీయపార్టీలు మొదలుగాగల పభేదాలన్నిటికీ అతీతులై ప్రజలు పనిచేయవలసి ఉన్నదనీ, కమ్యూనిస్టుల నిర్వహణ నిర్వహణలోనే ఉన్నప్పటికీ నెల్లూరులోని పోలియో అనుమతికి భారీ ఎక్కువ పరికరాలు సమకూర్చుకోవడంలో వారు సహాయంలోనే సాధన అమె అన్నారు.

తిక్కవరపు పిచమ్మ సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌ను, బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్‌నుకూడా అమె సందర్శించారు. శ్రీమతి అల్లాడి అన్నపూర్ణమ్మ, శ్రీ విశ్వనాథరామిరెడ్డి, శ్రీ ఏనుగు పట్టాభిరామిరెడ్డి ప్రభృతులు అమెకు ఆ యా సందర్భాలలో స్వాగతం చెప్పారు.

మద్దూనమ్మ మహిళాసభను కూడా అమె సందర్శించారు.

జిల్లా హరిజనసేవక సంఘం అధ్యక్షుడు ఏర్పాటైన సంఘసేవకుల సమావేశంలో ప్రసంగిస్తూ, సేవా రంగంలోనివారు పార్టీ రాజకీయాలకు దూరంగా ఉండాలని అమె ఉద్బోధించారు. అమె ఉర్దూలో ప్రసంగించారు. శ్రీ గోపాలకృష్ణ తెలుగులోకి తర్జుమా చేశారు. శ్రీ తిక్కవరపు రామిరెడ్డి స్వాగతంచెప్పారు. శ్రీమతి అల్లాడి అన్నపూర్ణమ్మ వందన సమర్పణ చెప్పారు.

సిక్కింలోకి చైనా సైనికుల అతిక్రమణ

మంగళవారం సంఘటనపై పెకింగు పుఢిల్లీ తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, జనవరి 21: మొన్న మంగళవారంనాడు చైనా సైనికులు 30 మంది సిక్కింలోకి అతిక్రమించివచ్చినందుకు భారత ప్రభుత్వం చైనా ప్రభుత్వానికి తీవ్ర ఆక్షేపణను తెలిపింది.

కయ్యానికి కాలు దువ్వే ఇటువంటి దురాక్రమణ చర్యలను కట్టిపెట్టవలసిందని గట్టిగా హెచ్చరించింది.

విదేశీ వ్యవహారాలశాఖ ప్రాపిన ఆక్షేపణ పత్రం నేడు ఇక్కడి చైనా రాయబారి కార్యాలయానికి అందజేయబడింది.

ఈ పత్రంలోని అంశాలు: జనవరి 19 సాయంత్రం 4 గంటలప్పుడు 30 మంది సాయుధ చైనా సైనికులు ఒక వైర్లెస్ సెట్టుతో సిక్కింలోకి వచ్చారు. వారితో ఇద్దరు పౌర ఉద్యోగులుకూడా వున్నారు. ఈ బృందం సరిహద్దుకు ఇవతల 2½ మైళ్లలో కోంగ్రా లాకు దక్షిణంగావున్న ప్రదేశంలో కనిపించారు. భారత గస్తీ బృందం ఒకటి వీరి చొరవాము కడుగొనడంలో వీరు టిబెట్ ప్రాంతంలోకి తిరోగమించారు.

సిక్కిం సరిహద్దున టిబెట్ ప్రాంతంలో సేనలను విస్తారంగా సమీకరించి, సైనిక స్థావరాలను వెలకొల్పిన మీదట చైనా ఇటీవల వెమ్మదిగా తమ దురాక్రమణ కార్యకలాపాలను అధికంగా చేస్తున్నది. గత అగస్టు 27-న డిసెంబరు 25, 26 తేదీలలో మాకూడా ఇటువంటి సంఘటనలు జరిగాయి. ఇవన్నీ చైనా కుట్రదేశంమీదపగ్రేడ్ శిక్షణ దుస్తంత్రంలో భాగమేనని భావించక తప్పటంలేదు.

ఇది ఇట్లా వుండగా 1964 ద్వితీయార్థంలో భారత సైనికులు, విమానాలు పలు తడవలు చైనా ప్రాంతంలోకి అతిక్రమించినట్లు లోగడ చేసిన అరోపణను తిరిగి పల్లిస్తూ చైనా విదేశాంగశాఖ సోమవారంనాడు పెకింగులోని భారతరాయబారి కార్యాలయానికి ఒక పత్రాన్ని అందజేసింది. భారతసేనలు 24 కార్యాయాలూ, విమానాలు 21 పర్యాయాలు అతిక్రమణలు జరిపినట్లు ఆపత్రంలోవుంది.

లిస్బన్‌లో అరెస్టులు

విద్యార్థులపై ప్రభుత్వం ధ్వజం

లిస్బన్, జనవరి 22: రాజకీయమైనకారణాలుచెప్పక పోర్చుగల్ ప్రభుత్వం నిన్న ఇక్కడ ఇద్దరు విశ్వవిద్యాలయ విద్యార్థులను, నల్గురు హైస్కూలు విద్యార్థులను అరెస్టు చేయించింది.

జరిగిన మూడు వారాలలో 30 మందికి పైగా విద్యార్థులు అరెస్టు చేయబడినారని. వీరిలో 7 గురు విద్యార్థినులుకూడా వున్నారని విద్యార్థి సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ అరెస్టులనుగూర్చి ప్రభుత్వంకూడా ఒక ప్రకటన చేసింది. 29 మంది విద్యార్థులపై కమ్యూనిస్టుపార్టీ సభ్యులన్న ఆరోపణ చేసి, వారిపై కేసు పెట్టింది.

జీపుల అక్రమ వినియోగం

సిబ్బందికి మంత్రి లక్ష్మీనరసయ్య హెచ్చరిక

వరంగల్, జనవరి 22: పంచాయతీరాజ్య వ్యవస్థ అన్నిస్థాయిలలోను ఎన్నిక ద్వారా వచ్చిన ప్రతినిధులు, ముఖ్యంగా జీపుల అక్రమ వినియోగాన్ని గురించి, ఉపాధ్యాయుల బదిలీలనుగురించి పవిధమైన విమర్శలకు తావు యివ్వరాదని రాష్ట్రపంచాయతీరాజ్య వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎం. లక్ష్మీ నరసయ్య హెచ్చరించారు.

"అవసరం లేచినట్లయితే ఉపాధ్యాయులను బదిలీ చేయవచ్చు. కాని యీ బదిలీలను సంవత్సరం అంతాన మాత్రమే చేయవలసి ఉంటుంది." అని పంచాయతీరాజ్య నిర్వాహకుల ప్రాంతీయ సమ్మేళన తుదిసమావేశంలో మాట్లాడుతూ మంత్రి విశదం చేశారు. రాష్ట్రంలోని పరిస్థితులు, సమితులు, చిన్న మెత్తాల పొదుపు ఉద్యమాన్ని ఉద్ధృతంగా కొనసాగించవలసిందిగా ఆయన కోరారు. రాష్ట్రంలో జరిగిన వాలుగు సమ్మేళనాలలోను చేసిన మాదనను ప్రభుత్వం పరిశీలించి, అమోదిస్తుందనిగూడా మంత్రి హామీ యిచ్చారు.

న్యాయశాఖ మంత్రి పి. వి. నరసింహారావు, యింతకుముందు మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తిని పెంపొందించటానికి ఒక సమగ్రమైన దృక్పథము, సాంద్ర విధానాలు అవసరమన్నారు.

అబ్దుల్లారు పాస్‌పోర్టులు

న్యూఢిల్లీ, జన 21: హజ్ యాత్ర చేసేందుకు, పాకిస్థానీయులు, బ్రిటన్‌కు వెళ్లేందుకు భారత ప్రభుత్వం షేక్ అబ్దుల్లాకు పాస్‌పోర్టు జారీచేసినట్లు, కాశ్మీర్ పబ్లిసిటీ ప్రధాన అధ్యక్షుడు మీర్జా అఫ్జల్ బేగ్ నేడు వెల్లడి చేశారు.

లాను ఢిల్లీలోవుండగా ప్రధానితోను, విదేశాంగ మంత్రితోను కాశ్మీర్ పరిస్థితినిగూర్చి చర్చలు జరిపినట్లుగూడా ఆయన తెలియజేశారు.

శ్రీ బేగ్ నేడు శ్రీనగర్‌కు బయలుదేరివెళ్లారు.

హిందీ వారోత్సవం ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 22: హిందీ వారోత్సవం నేడు ఇచ్చట ప్రారంభమైంది. ప్రధాని శ్రీ శాస్త్రి 'హిందీ జెండా'ను కొన్నారు. ఈ వారంలో నీరు దాదాపు 5 లక్షల హిందీ జెండాలను అమ్ముతారు. జనవరి 26 న హిందీ అధికారభాష అవుతున్నందుకు చిహ్నంగా ఈ ఉత్సవాన్ని ఢిల్లీ రాష్ట్ర హిందీ సాహిత్య సమ్మేళనంవారు జరిపిస్తున్నారు.



ఏనుగు బ్రాండ్ రీబిల్ట్ టైర్లు

కాలికట్ టైర్ రీట్రేడింగ్ కంపెనీ

హెడ్ ఆఫీసు: కాలికట్-1

బ్రాంచీలు: కడప, ఎర్నాకులం, నాగపూరు, విజయవాడ, మద్రాసు.

కన్‌సెషనేర్ అయితేయిస్: మైసూర్ టైర్స్, మైసూరు. * యస్కాన్ టైర్ రీట్రేడింగ్ కంపెనీ, సికింద్రాబాద్. * టైర్ సర్వీస్ (ఇండియా), కలకత్తా.

కాలికట్ టైర్ రీట్రేడింగ్ కంపెనీ,

42, బజార్ స్ట్రీట్, మద్రాసు-2.

ఫోన్: 83806, 82806 —:— గ్రాంతి

గ్రంథుల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ పుష్య బ॥ సప్తమి 1965 సం॥ జనవరి 23 శనివారం శ॥ సప్తమి రా. 4-15; హస్త ఉ. 7-47; వర్జ్యం ప. 4-2 ల 5-41 కు.

బ॥ అష్టమి జనవరి 24 ఆదివారం ఆ॥ అష్టమి రా. 5-11; చిత్రా ప. 8-34; వర్జ్యం ప. 2-32 ల 4-15 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
వరాయణము పరమ ధర్మవిదులెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ పుష్య బ॥ సప్తమి
శనివారం

సిక్కింపై చైనా దాడులు

చైనావల్ల భారతదేశం సరిహద్దులకు ప్రమాదం తీరలేదని పెకింగ్ సేనలు ఆ సరిహద్దులలో పాగిస్తున్న దుశ్చర్యలవల్లనే విశదమవుతున్నది. అయితే ఈ చర్యలలో కొత్త రకం ఎత్తులు గోచరిస్తున్నాయి. చైనా సేనలు ఇప్పుడు భారతి భూభాగాన్ని అతిక్రమించడంలేదు; భారతదేశం రక్షణలో వున్న సిక్కింరాజ్యం భూభాగాన్ని అతిక్రమిస్తున్నాయి; కొద్దిరోజుల వ్యవధిలోనే ఇటువంటి అతిక్రమణలు రెండుసార్లు జరిగాయి. దీనికితోడు చైనా భారతదేశం మీద ప్రత్యారోపణలు చేస్తున్నది. భారత్ విమానాలు, సైన్యాలు తన సరిహద్దులను అతిక్రమిస్తున్నట్లు ఆరోపిస్తున్నది. సరిహద్దులలో ఉద్రేకాలను రెచ్చగొట్టడానికి చైనా చేస్తున్న వనులుగా వీటిని భారత ప్రభుత్వం భావిస్తున్నట్లు చైనాకు పంపిన అధికారిక లేఖల మూలంగా తెలుస్తున్నది. కాని ఈ చర్యలు ఇంత అల్పవయోజనం మాత్రమే కల్గినవని అనుకోవడానికి ఆస్కారంకన్పించదు.

భారతదేశం చైనాబారినుంచి తన సరిహద్దులనేగాక, సిక్కిం, భూటాన్ సరిహద్దులను, ఆ మాటకువస్తే నేపాల్ సరిహద్దులనుకూడా సంరక్షించవలసి వున్నది. ఈ రాజ్యాలలో నేపాల్ మాత్రం చైనాతో ప్రత్యక్ష సంబంధాలు కలిగివుంది. తక్కిన రెండు రాజ్యాలు భారతదేశం రక్షణ హామీనిపొందివున్నాయి. ఆ దేశాలను చైనా ఏమి చేసినా, మనం ఆ పని మనమీదనే జరిగినట్లు అక్షరాలా భావించి అందుకు ప్రతీకారంగా తగిన చర్యలుతీసుకోవలసివుంటుంది. మనకు సంబంధించినంతవరకు పరిస్థితి ఇది. ఈ ఈపద్ధతిని సిక్కిం, భూటాన్‌లు కూడా ఆమోదిస్తున్నాయి.

కాని చైనాకు, భారత్‌కు ఇంతవరకు నడిచిన ఉత్తరప్రత్యుత్తరాలనుబట్టిచూస్తే ఈ స్థితిని పెకింగ్ ప్రభుత్వం అంగీకరించకపోవడం గోచరిస్తుంది. అందువల్లనే ఇప్పుడు చైనాసేనల ఈ చర్యలకు కొత్త అర్థం చెప్పుకోవలసివుంటుంది. భారతదేశం మీద ప్రత్యక్షంగాగాక సిక్కిం లాంటి దేశంమీద దాడిజరిపి, లేక, ఆ దేశాన్ని చిరాకుపెట్టి పరోక్షంగా భారతదేశాన్ని ఇరుకున పెడితే ఏమవుతుందంటే అటు చైనా అధినాయకులు యోచిస్తూ వుండినట్లు భూటాన్‌లో ఇటీవల జరిగిన సంఘటనలు వూర్థిగా అంతరంగిక మైనవైనట్లు కనిపించిన అందులో చైనా చేయికూడా కొంతవరకు లేకపోలేదని అనుమానించదగిన పరిస్థితి ఏర్పడింది. ఆ దేశంలో ఏ రెండు ప్రసిద్ధ వంశాలమధ్య దాని భవిష్యత్తు, అభివృద్ధి ప్రస్తుతం ఆధారపడివున్నాయో ఆ రెండు వంశాల మధ్యతగాదా ఏర్పడింది. ఈ తగాదా ఒకే ప్రధాన రాజకీయ సమస్యలో దీలికలు వచ్చి, అది బలహీనపడిపోవడంవంటిది; అట్లా జరిగినప్పుడు అటువంటి వ్యవస్థ ఆధారంగావున్న ఒకానొక దేశంలో ఎటువంటి విపరీతాలు సంభవిస్తాయో అటువంటి విపరిణామాలు ఏర్పడవు అని వాదిస్తే దాన్ని కాదనే వీలుకన్పించదు. అటువంటి కలతివల్ల ఏ దేశంలోనైనా రాజకీయ వ్యవస్థ బలహీనపడుతుంది. ఆ బలహీనత ప్రభావం ఆ దేశాన్ని రక్షించవలసిన దేశంపై కూడా పడుతుంది.

ఇప్పుడు సిక్కింపై చైనా సాగిస్తున్న ఈరకమైన అతిక్రమణనుకూడా ఇటువంటి దృష్టితోనే ఆలోచించవలసి వుంటుంది. అక్కడ చైనా పెద్ద ఎత్తుదాడిని తలపెట్టవచ్చు; తలపెట్టకపోవచ్చు; ఇతరత్రా తాతనకు వున్న చిక్కులదృష్ట్యా, ప్రపంచ పరిస్థితులదృష్ట్యా చైనా ఇప్పుడు పెద్ద ఎత్తు దండయాత్రలకు పూనుకొనదే అనుకుందాము; అయితే ఇక్కడ కూడా చైనా దూరాలోచనాధోరణికి మన సన్నద్ధతికి తేడా వుంది. మనం ఏవి చైనాకు అనుకూల పరిస్థితులుగా కావనుకుంటామో వాటిని చైనా తనకు అనుకూలమైన పరిస్థితులుగా భావించవచ్చు. పైగా ఇప్పుడు చైనా అణ్వస్త్ర రాజ్యం అయింది; రాకెట్ బలాన్ని పెంచుకుంది. రష్యా తనకు సూటిగా సహాయం చేయకపోయినా, ఇండోనేషియాతో లాలూచీపడి ఆదేశానికి రష్యా సరఫరాచేసిన ఆయుధసామగ్రిని చైనా పొందదని ఎక్కడా లేదు. ఇటీవలవస్తున్న వార్తలను బట్టి చైనా విమానబలం కూడా పటిష్టం అవుతున్నట్లు, విస్తరిస్తున్నట్లు తెలియవస్తున్నది. పరిస్థితి ఈవిధంగా వున్నప్పుడు చైనా ఇదిచేయవచ్చు, ఇది చేయదు అనుకునే వీలువుండదు.

చైనా ఏమి చేసినా చేయకపోయినా, సిక్కిం ప్రజలలో మనపట్ల విశ్వాసాన్ని సడలించగల్గితే అక్కడికి ఒక విజయాన్ని సాధించినట్లే అవుతుంది; సిక్కింలో రాజకీయ అవ్యవస్థను సాధించగల్గినా, అది చైనాకు చాలు. మన ఇరుగు పొరుగున వున్న అనేక దేశాలవిషయంలో చైనా అనుసరించిన రాజనీతిని మనం విస్మరించకూడదు. చైనాకు రాజకీయయుద్ధం వేరు వేరు విషయాలు కావు. ఈ విషయాన్ని గుర్తించి భారతదేశం అప్రమత్తతతో వ్యవహరించవలసివుంటుంది. మనమీద ఆధారపడివున్న రాజ్యాలరక్షణకు ఒక్క సైన్యాన్ని పెట్టుకుని వ్యవహరిస్తే చాలదు. రాజకీయంగా, ఆర్థికంగా ఇంకా ఇతర పద్ధతులలో కూడా చైనా చేస్తున్న ఎత్తులకు, చేసే చేతలకు ప్రతిక్రియలు ఆలోచించి వాటిని ప్రయోగిస్తూ మన స్థితి చెడిపోకుండా పెకింగ్ ఆటలు సాగకుండా జాగ్రత్తగా చూచుకోవాలి.

అంతరంగతరంగం

విదేశాంగశాఖ సిబ్బంది

—సంస్కరణల ఆవశ్యకత

శ్రీ ఇంద్ర మల్ హోత్రా

భారతదేశం అనుసరిస్తున్న విబంధ విధాన, సరళికంగా బాగానే ఉందంటే అది కళ్ళకు కనిపించే విషయాన్ని, మనస్సుకు ప్రీతిమైన విషయాన్ని యింకోసారి చెప్పటంగా ఉంటుంది.

చైనా దండయాత్ర, జాతీయ ఆర్థిక వ్యవస్థలో ఒడుదుడుకులు, యివన్నీ విదేశాలలో మన ప్రతిష్ఠను దెబ్బతీసినమాట నిజమే. అయితే యీ దండయాత్రవల్లగాని, ఆర్థికరంగంలో కష్టాలవల్లగాని లేక చైనా దండయాత్ర అనంతరం విదేశాలవల్ల పొందిన నష్టాలువలనకాని, విబంధవిధానయొక్క ఉపయోగకరత్వం ఎంతమాత్రమూ తగ్గలేదు. పొట్టిగా చెప్పాలంటే చెడలేదు. పైగా అటు రష్యా, యిటు అమెరికాకూడా భారతదేశం రక్షణ సన్నాహాలకు సహాయంచేయటానికి సిద్ధపడుతూ ఉన్నాయి. మన విబంధవిధానానికి గాని, ఆర్థిక అభివృద్ధికోసం పొందుతున్న సహాయానికి గాని, ఇట్లా ఉభయులనుంచి పొందుతున్న పైనికి సహాయం ఎంతమాత్రం ప్రతిబంధకం కావటం లేదు. ఈ కారణంచేత విబంధవిధానయొక్క మంచిచెడ్డలను గురించి తరచు దేశంలో కొనసాగుతూవుండే చర్చ నిరర్థకమేకాక వృథాకాల వ్యయంగా గూడా పరిణమిస్తున్నది. ఇట్లా చేసే కంటే ఇందులో విదేశోద్యోగస్తులు కాలాన్ని, చాకుచక్యాన్ని ఈ విబంధవిధానం అనుసరణలో ఇంకా ఎక్కువ వేర్పును, శక్తిని చూపించగలరులకు వీలుగా వినియోగిస్తే ఎంతో మేలు జరుగుతుంది. ఇది ఇట్లావుండగానుక, ఇప్పుడు విదేశాంగ విధానానికి ప్రధాన ఉపకరణమైన విదేశాంగశాఖ సిబ్బంది పరిస్థితిని మెరుగుపెట్టటానికి ఉద్దేశించబడిన ఈ చర్చ అర్థవంతం, అవశ్యకము అవుతున్నది.

ఈచర్చయొక్క పూర్వాపరాలను పరిశీలించే ముందు విదేశాంగవిధానాన్ని జయప్రదంగా కొనసాగించటానికి ఉపయోగపడుగల సాధనాసీతమైన నాయకత్వం అవసరమని చెప్పవలసి వుంది. గత ఆరు ఏడు మాసాల్లోలా విభిన్నమైన నాయకత్వం దొరికిఉండలేదు. ఆ మాటకు వస్తే అంతకుముందు రెండు సంవత్సరాల్లోగూడా అది లోపించే ఉంది.

ఇంకో విషయాన్నిగూడా గమనించాలి. 17 సంవత్సరాలపాటు శ్రీ నెహ్రూ, విదేశాంగశాఖకు అధ్వర్యం సహించారు. అప్పుడు ఆయనకు ఆయనే విదేశాంగమంత్రి; ఇంకో అధికారిఅంటూ లయనప్పటికి. అట్లా జరిగినందువల్ల శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఆ శాఖను, శ్రీ స్వరణ్ సింగుకు అప్పగించినప్పటినుంచి ఒక విచిత్రమైన పరిస్థితి అవతరించింది. ఇతరశాఖలన్నీ ప్రధాన మంత్రితో వ్యవహరించే పద్ధతిని యిప్పటికి ఎప్పుడో ఏర్పాటుచేసుకొనివున్నాయి. విదేశాంగశాఖకు అటువంటి పద్ధతి యింకా కుదరలేదు. మరి విదేశాంగవ్యవహారాల్లో ప్రధానమంత్రి నిత్యసన్నిహిత్యము, అనుస్యూతమైన ఆసక్తి ఉండితీరాలి. ఇది సరిగా లేనందువల్ల ప్రధాన మంత్రి కార్యాలయానికి, విదేశాంగశాఖకు నడి అయిన అనుబంధం, సరిఅయిన సంయోజనము లేదని ఫిర్యాదులు వినవస్తున్నాయి.

ఇటీవలే యింకో చిక్కు కూడా తటస్థపడింది. శ్రీ స్వరణ్ సింగును విదేశాంగమంత్రిగా నేనివప్పుడు ఆయన ఏవో ఘనకార్యాలు చేస్తాడని అంతా అనుకున్నారు. కాని ఆ అనుకున్నదేదీ కనిపించలేదు. విదేశాంగశాఖ కార్యాలయమే ఇంకా ఆయనకు అంతుపట్టలేదు. అది పనిచేసేతీరుపై ఆయన ముద్ర పడటానికి ఇంకా కాలం పడుతుంది. ఘట్టోతో నాలుగుగోడలమధ్య కూర్చుని మంతనాలు జరిపినప్పుడు ఆయన చూపిన చాకచక్యం, సమితిలోగాని' లేక క్రైరో మహాసభలోగాని ఆయనకు అవరాగా వచ్చినజాడ కనిపించదు. ఇవి మరి బహిరంగంగా జరిగే సమావేశాలు.

* * *

ప్రధానమంత్రి విదేశాంగశాఖ సిబ్బందిని గురించి, విదేశాంగమంత్రికి ఒక సూచన చేశారు. ఈ సిబ్బందిలోకి ఉద్యోగులను తీసుకోవటం, శిక్షణ యివ్వటం, చేయటం మొదలైన అన్నివిషయాలను పునర్విమర్శన చేయాలని ప్రధానమంత్రి అభిప్రాయం. ఆయన అట్లాచేస్తే బాగుంటుందని విదేశాంగ మంత్రికి చెప్పారు. ఇది అవశ్యం జరగవలసిన పని. నిజం చెప్పాలంటే యిది ఎన్నడో జరిగి ఉండవలసింది. కాని యీ పనిని ఎవరికివదిలే వారికి అప్పగించి లాభంలేదు. సమర్థులు అయినవారికి అప్పగించాలి. ఇట్లాగే యితర శాఖల విషయంలోగూడా చేయించాలి. ఇదంతా బాగానే ఉంటుంది.

పునర్విమర్శనకు సంబంధించిన సూచనలో పాటు, వెల్లడింపబడిన కొన్ని ప్రత్యేకమైన భావాలు, ఉడికీఉడకని అన్నంవంటగా ఉన్నాయి. ఇందులో ఒక అభిప్రాయం యిట్లా ఉంది. ఇప్పుడు ఐ. సి. ఎస్; ఐ. పి. ఎస్ మొదలైన వాటికి ఉద్యోగులను 'రిక్రూట్' చేయటానికి ఒక వయఃపరిమితి నిర్ణయమై వుంది. ఈ పరీక్షకు వచ్చేవారికి 21 ఏళ్లు నిండాలి. ఇప్పుడు ఐ. ఎఫ్. ఎస్. ఉద్యోగులకు అంతమాత్రపు వయఃపరిమితి సరిపోదనీ, కనీసం 30 ఏళ్లుగా అన్నా దానిని నిర్ణయిస్తే బాగుంటుందని ఒక అభిప్రాయం. ఈ ఐ. ఎఫ్. ఎస్. ఉద్యోగాల్లోకి ప్రభుత్వంలో యితరశాఖల్లో పని చేస్తున్నవారిని కాకుండా స్వైనెటురంగంలో పనిచేస్తున్నవారికూడా తీసుకోవాలన్నది ఇంకో సూచన. ఇట్లా చేస్తే మంచి అనుభవంగల వారు విదేశాంగశాఖలోకి వస్తారన్నది ఇక్కడ ఆలోచన.

అయితే ఇటువంటివాళ్లు ఈ ఉద్యోగాల్లో ప్రవేశించేటప్పటికే కరడుకట్టిన భావాలుకల వ్యక్తులు ఒక వారం రోజుల పాటు విదేశాంగశాఖ సిబ్బంది భవిష్యత్తును గురించి చర్చ జరిగింది. ఇప్పుడు విదేశాంగవిధానాన్ని గురించి, దాని వ్యవహారాన్ని గురించి తీవ్రమైన పరిశోధన జరుగుతోంది కాబట్టి, ఈ చర్చ జరగటం గూడా ఉపితంగానే ఉంది. —సం]

వాళ్ళు వైశ్యులుకలవాళ్ళు అయివుండి, వారికి భక్షణ ఇచ్చినాగూడా ప్రయోజనంలేని పరిస్థితి ఏర్పడుతుంది. దేశీయసాలనాసిబ్బందిలోనుంచి కొంతమంది ఉద్యోగులను విదేశాంగశాఖసిబ్బందిలోకి ప్రతి సంవత్సరం అల్పకాలిక వ్యవధి ప్రకారం తీసుకుంటూ, వారిని విదేశాలకు పంపించాలని. అట్లాగే విదేశాంగశాఖ తాలూకా ఉద్యోగులను దేశీయశాఖల ఉద్యోగాల్లోకి బదిలీచేసి అల్పకాలిక ప్రాతిపదికమీదనే ఆ ఉద్యోగాల్లోకి పనిచేయించాలని యింకోసూచనవుంది. ఇది పైకి బాగానే ఉంటుంది. కాని ఇందులో వున్న ముప్పుబందులు, దోషాలు బాగా పరిశీలిస్తే ఘోరమైనవి కనిపిస్తాయి.

ప్రస్తుతం విదేశాంగశాఖ సిబ్బందిలో పనిచేరాని వారుకు చాలాఉంటారు. దీనిని 'దృష్టాంగాన్ని' ఖండించి 'శేషాంగశేణి'ని స్వస్తిపరచాలి. కొత్త రకాన్నిఎక్కించాలి. అదిజరగాలంటేవిదేశాంగశాఖ సిబ్బందినంతటిని, పద్ధతులు పూర్తిగామారాలి. ఈ సంఘం పద్ధతు-స్వీ స్వాన్తంతోకూడి పిడన కట్టుకున్నట్లు ఉంటున్నాయి. ఇది అప్పుడిగ్భంధనం చేసుకున్నట్లు కనిపిస్తూ ఉంటుంది. బయటవారికి ఎవరికైనా విదేశాంగశాఖలో పెద్దఉద్యోగం యిస్తే, ఈ సంఘం గొల్లన గోలపెరుగుతుంది. ఇది ఎంతమాత్రంఅనందించదగినదేవిషయంగాలేదు. అయితే కొత్త నెత్తురు ఎక్కించేప్రయత్నం సిబ్బంది సామర్థ్యం, దాని శీలము దెబ్బతినకుండా ఉండేటట్లు చూసుకోవలసిఉంటుంది. దౌత్య ధర్మం ఉందంటే అది తేలికగా అబ్బే విద్య కాదు. అందుకు ప్రత్యేకమైన వెర్పు. కృషి విజ్ఞానం అన్ని ఉండాలి. అర్థికసంబంధమైన ప్రణాళికారచనలోలాగానే యిక్కడగూడా గొప్ప నైపుణ్యము, సర్వవిషయాల్లో పాండిత్యము అవసరం. ఇటువంటి అర్హత అన్నవారినే విదేశాంగశాఖ తాలూకు ప్రధాన ఉద్యోగాల్లోకి తీసుకోవాలి. వారు శాస్త్రవేత్తలు కావచ్చు, విద్యావేత్తలు కావచ్చు, లేక పరిపాలనాదక్షులు కావచ్చు, ఎవరైనా పైన పేర్కొన్న అర్హతలు తేలిపోతే, వారిని తీసుకొనగూడా వృథా అవుతుంది. ఇట్లా అన్నిఅర్హతలూ ఉన్నవారిని తీసుకొని వెంటనే పొమ్మనటం బాగుండదు. ఆ ఉద్యోగాల్లో వారు, వారికి ఆ ఉద్యోగాలు కొంతకాలమైనా ఉండేటట్లుచూడటం అవసరం. అందువల్ల సమాజవికాసశాఖ ఉద్యోగాల్లోనే, కన్జర్వేటివ్‌లుఅభీకర్షుగాను పనిచేస్తున్నవారిని తీసుకువచ్చి వారికి అల్పకాలిక ప్రాతిపదికను విదేశాంగశాఖ ఉద్యోగాలిస్తామంటే—మేలువంగతి అట్లా ఉంచుదాము—గొప్పఅపకారం జరిగిపోతుంది.

ఇక్కడ ఒక చిన్నఉదాహరణ: తప్పో ఒప్పో అణుబాంబు నిర్మించకూడదనుకున్నాము. అప్పుడు మనకు నిరాయుధీకరణ అన్నది జీవన్మరణసమస్యగా ఏర్పడిపోతోంది. అయితే మనవిదేశాంగశాఖలో ఎంతమంది ఈ నిరాయుధీకరణ సమస్యలను గురించి గట్టిగా తెలిసినవాళ్ళు ఉన్నారు. ఎంతటి మహానుభావులకైనా ఈ నిరాయుధీకరణ వ్యవహారాన్ని గురించిన రికార్డులను చదవాలంటేనే కనీసం రెండేళ్ళు పడుతుంది. ఇప్పుడు ఒక ఉద్యోగిని ఒక జిల్లాకు బదిలీచేస్తే మూడుసంవత్సరాలపాటు ఆ పనులు చూచుకుర్మమే ఏర్పాటుచేస్తే ఈ నిరాయుధీకరణసమస్యల తాలూకు దండకం నెలకు చదివే ప్రయాస ఎందుకు పడతాడు? పడడు. ఇంకా ఈ ఆలోచన ఎందుకు వస్తున్నదంటే విదేశాలలో పనిచేస్తున్న మన దౌత్య ఉద్యోగులకు చాలామందికి, మన దేశాన్ని గురించే పూర్తిగా తెలియదు. అందువల్లనే ఈ 'బదిలీల' ఆలోచన వస్తోంది. పైలోపాన్ని తీర్చుకోవలసిందే, కాని ఇక్కడగూడా ఒక సంగతి గుర్తుంచుకోవాలి. ఈ మన దూతలు పదేళ్లో మన దేశయొక్క ప్రతిరూపాన్ని చిత్రించటం అనే పనికంటె మన దేశంయొక్క ఆర్థికమైన రాజకీయమైన యోగక్షేమాలకోసం గట్టిగా పాటుపడటంలేకుండటంది. ఇది చాలా ప్రధానమైనది దీనిని మరచిపోకూడదు.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో]

పదవులకు రాజీనామా ఇవ్వండి

మిత్రా పట్నాయక్‌లకు ప్రతిపక్షుల విజ్ఞప్తి

భువనేశ్వర్, జన 22: పదవులకోసం ప్రజల పార్టీ క్షేమం అతిశయమని ఎంచి, పదవులకు రాజీనామా ఇవ్వవలసిందని శ్రీ బిజేన్ మిశ్రాకు, శ్రీ బిజూ పట్నాయక్‌కూ వారి ప్రతిపక్షులైన కాంగ్రెస్‌వారు ముగ్గురు నేడు విజ్ఞప్తి చేశారు.

ఒరిస్సాలో 'ఆరోగ్యకరమైన వాతావరణం' వాతావరణం' ఏర్పడటానికి ఈపని చేయటం అవసరమని వారు పేర్కొన్నారు.

ఈవిజ్ఞప్తి చేసినవారు శ్రీ యుతులు పనమాత పట్నాయక్, పద్మితమోహన్ ప్రధాన్ సురేంద్రనాథ్ పట్నాయక్.

శ్రీ బిరేన్ మిశ్రా, ఒరిస్సా ముఖ్యమంత్రి పదవికీ, శ్రీ బిజూపట్నాయక్ కాంగ్రెస్ కార్యకర్త సభ్యత్వానికీ రాజీనామా వ్రాయాలని వీరి భావం.

బీహారులో హిందీకి అధికారభాష హోదా

పాట్నా, జనవరి 22: పరిపాలనా వ్యవహారాలకూ, శాసన నిర్మాణానికి 26—నుంచి హిందీభాషనే వినియోగించటానికి బీహార్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని పరిపాలనాశాఖామంత్రి నావల్ కిషోర్ సిన్హా నేడు వెల్లడించారు.

ఢిల్లీలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి వచ్చిన అమెరికా ప్రతినిధులు

'అన్న లేడు; ఆయన పిల్లలు నానాకష్టాల్లో ఉన్నారు'

ప్రతిపక్షం ఆరోపణలకు మైసూర్ ముఖ్యమంత్రి జవాబు: అవిశ్వాసతీర్మానం విఫలం

బెంగళూరు, జనవరి 21:

మైసూరు మంత్రివర్గంపై ప్రతిపక్షం తెచ్చిన అవిశ్వాసతీర్మానాన్ని శాసనసభ నేడు ఓడించింది. ఈ తీర్మానంపై నాలుగురోజులపాటు చర్చ జరిగింది.

తీర్మానానికి వ్యతిరేకంగా 131 మంది సభ్యులు ఓటు చేయగా, 29 మందిమాత్రమే అనుకూలంగా ఓటు చేశారు. ముగ్గురు సభ్యులు ఎటూ ఓటుచేయలేదు.

సభలో మొత్తం 209 మంది సభ్యులున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప చర్చకు సమాధానం చెప్పుతూ బ్యాంకు సొసైటీ సంపాదించటానికి తనపదవిని, అధికారాన్ని దుర్వినియోగపరచి ఉండివుంటేయితే బుక్కడి సభలో ఇంత ఉండేవాళ్లేకాదని, అట్లా కుండటం తనకు యిష్టంలేదనీ అన్నారు.

తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ ఎస్. శివప్ప జవాబుచెప్పటానికిగల పాక్కుడు పుస్తకరింపుకొని యీ విధంగా తెలియజేశారు.

"ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా అవినీతిపరుడు, దురభిమాని అని నేను అరోపించలేదు. కాని ఆయనచుట్టూఉన్న మనుష్యులు బాగా సంపాదించారు. ఆ పేరుకు ముఖ్యమంత్రి బాధ్యుడని నా అభిప్రాయం."

శ్రీ నిజలింగప్ప 15 నిముషాలసేపు మాట్లాడారు. "ఈ పర్యటనలో కొత్తగా చెప్పేదేమీ లేదు. కాబట్టి నేను సమాధానం చెప్పవలసినదిగూడా ఏమీ లేదు. కొందరు కాంగ్రెస్ సభ్యులు-తిరుగుబాటు దారులు-24 ఆరోపణలు చేశారు. వాటిని దేశీయాంశమంత్రికి సమర్పించారు. ఆ ఆరోపణలను నాకు పంపలేదు. ప్రతిక్షంలో వాటిని మాచి నప్పుడు, ఆ ఆరోపణలను నాకు పంపనవసరిదిగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించాను. ఆ ఆరోపణలకు సమాధానాలిచ్చాను. అవి సత్యదూరమైనవిగా కనిపించాయి. దాన్ప్రతిపక్షం సమర్పించిన ప్రతిపక్షం వారి ఆరోపణలు, తిరుగుబాటు కాంగ్రెస్‌వారుల ఆరోపణకు సంబంధించి అవిశ్వాస తీర్మానంపై చర్చలో ప్రతిపక్షంవారు ఆ ఆరోపణకు సప్తారేమోనమనుకున్నాను. కాని వారిట్లా చేయలేదు. ఆ విధంగాచేస్తే అవి యిక్కడ అబద్ధపు ఆరోపణలుగా విరూపించబడగలవని వారికితెలుసు. మంత్రివర్గంపై ఆరోపణలతేలటానికి ఇదా సభే సరిఅయిన వేదిక. కాని ప్రతిపక్షంవారు అట్లా చేయకుండా ప్రతికలను వేదికగా చేసుకున్నారు." అని ముఖ్యమంత్రి చెప్పారు.

తన సోదరుడువ్యక్తిగతప్రయోజనంకోసంతన పదవిని, అధికారాన్ని ఉపయోగించుకొని ఉన్నట్లు ప్రతిపక్షంవారు వాదిస్తున్నారని చెబుతూ, తనకు తోచింపజేస్తున్న సోదరుడిగురూరేలని చెప్పవలసివస్తున్నందుకు విచారిస్తున్నానని, తన అన్నగారు కొన్ని సంవత్సరాలక్రిందట మరణించగా, ఆయన సంతానం నానాకష్టాల్లో ఉన్నారని శ్రీ నిజలింగప్ప చెప్పారు. ఆ పిల్లల్లో ఒకరు అన్నప్రతిలో వున్నారు. వారికి సలహా యంచేయటానికి వాకు శక్తిలేదు. దీనిని గురించి వారికి కనకందాకా ఉంది." అన్నారు.

శరావతి లోయజల విద్యుత్ ప్రాజెక్టునిర్వహణనుగురించి యిదివరలో చేసిఉన్న ఆరోపణలే ప్రతిపక్షంవారు యిప్పుడు తిరిగి ప్రస్తావించారనీ, వాటికి తనకాబినెట్ మంత్రులు యిదివరకే సమాధానంచెప్పారనీ ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఆ ప్రాజెక్టు నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణపై వ్యాయవివారణ జరిపించవలసిన అవసరం ఏదీ లేదన్నారు. ప్రతిచిన్న విషయం పైన వ్యాయ వివారణ జరిపించటం సాధ్యమేనా? అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం సత్యరంగా అభివృద్ధి చెందాలన్నట్లయితే, మంత్రి శ్రీమంగాను తెలివితేటలతోను నిర్ణయాలు చేయాలి. అట్లా సత్వర నిర్ణయాలు చేయలేని మంత్రి ఆ పదవిలో ఉండటానికి అనర్హుడు' అని ఆయన స్పష్టంచేశారు.

తరావతి, మైసూరుకు 'ఒక్కి' లాంటిదనీ, రాష్ట్రంయొక్క ఆర్థికాభివృద్ధిని, అది ఎంతో పెంపొందించ బోతున్నదనీ ముఖ్యమంత్రి వివరించారు.

బీజాపూర్‌లో గత సంవత్సరం జరిగిన సువర్ణ 'తులాభార్'ల్పనం సందర్భంలో సమాచారచిత్రం 'కర్నాటక్కు'ను తన బంధువుకు ఒకనికి యివ్వటం జరిగిందన్న ఆరోపణకుగూడా శ్రీ నిజలింగప్ప ఖండించారు.

ప్రతిపక్షసభ్యులు, ప్రభుత్వప్రత్రాల పోటీ నకళ్లను చర్చాసమయంలో ప్రదర్శించటాన్ని ఉదహరించి ప్రభుత్వ పత్రాలను అవినీతికరమైన మార్గాల్లో వారు సంగ్రహించి ఉండాలన్నారు. అవినీతిని విరోధించేపద్ధతి యిదేనా అని ప్రశ్నించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ శివప్ప మాట్లాడుతూ మంత్రివర్గం రాజీనామాచేసి ఓటర్ల తీర్పును పరిగ్రహించాలని చెప్పారు.

అవిశ్వాసమన్న విషయంలో ప్రభుత్వం బుద్ధిగా చర్యలుతీసుకోకుండా ఉన్నట్లయితే ఆకలి మరణాలు సంభవించి ఉండేవి. దేవరాజ్ మంత్రి శ్రీ కృష్ణప్ప చెప్పారు.

అణుపదార్థ ఉత్పత్తి ఆపాలి

సమితిలో స్వీడన్ సూచన

సమితి కార్యాలయం, జనవరి 22: సైనిక ప్రయోజనాలకు అణుపదార్థ ఉత్పత్తి నే ఆపులయాలనీ. అదే అణ్వాయుధాల వ్యాప్తి నిరోధించటానికి తగు మార్గమనీ స్వీడ దేశం సమితిలో మాచించింది.

దినఫలం

23-1-1965 శనివారం

[శకనం॥ 1886 మాఘ మాసం 3]

మేషం:
(అశ్వి, భర, కృ 1 పా)
ఈ దినంకూడా అనుకూలంగా ఉంటుందని అశించడానికి అవకాశంలేదు. వృత్తివ్యాపారాల్లో పాటివారితో భేదాభిప్రాయాలు రాగనూవచ్చు ఉన్నాయి. ప్రయాణాల్లో ప్రయోజనంకంటే ప్రయాస అధికంగా ఉంటుంది. భరణీనక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే ఉదయం జాగ్రత్తగా ఉండడం మంచిది.

వృషభం:
(కృ 2,3,4 పా, రోహిణి, మృ 1, 2 పా)
వృత్తి వ్యాపారాల్లో ముఖ్యమైన వ్యవహారాలు యీ దినం పూర్తిచేయడం మంచిది. ఉద్యోగంలో కొంచెం శ్రమకలిగినా గౌరవం బాగాఉంటుంది. అనుకూల వార్తలను వింటారు. సాహిత్య కళారంగాల్లో కృషిచేసే వారికి మంచిసమయం. రోహిణీ నక్షత్రజాతకులకు మాత్రం ఉదయం బాగా ఉండదు.

మిథునం:
(మృ 3,4పా, ఆర్ద్ర, పున 1,2,3 పా)
వృత్తి వ్యాపారాల్లో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. వృత్తిలో యెక్కువ విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిదికాదు. రాజకీయ వ్యవహారాల్లో మీకు మున్ముందు ఉపయోగించగల సంఘటనలు జరుగుతాయి. పునర్వసూ నక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం:
(పు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)
వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగులాయి. వ్యాపారంలో మీకు అనుకూలమైన ఒప్పందాలు కుదురుతాయి. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి. విలాస వస్తువులు కొంటారు. పుష్యమీనక్షత్ర జాతకులకు ఉదయం చాలా బాగుంటుంది.

సింహం:
(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)
వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగానే నెరవేరుతాయిగాని విశేషమైన ఫలితాన్ని ఆశించడానికి అవకాశం లేదు. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. మఘానక్షత్ర జాతకులకు ఉదయం చాలా అనుకూలంగా ఉంటుంది.

కన్య:
(ఉత్తర 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా)
వృత్తి వ్యాపారాల్లో మీరుచేసే ప్రయత్నాలు కొన్నివ్యతిరేకమై పోయినట్లు కన్పిస్తాయిగాని వాటివల్ల మీరు తగిన ప్రయోజనాన్ని పొందగలరు. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రముఖత పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు. హస్తానక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల:
(చిత్త 3, 4పా స్వాతి, విశా 1,2, 3 పా)
పూర్తిగా నెరవేరేవరకు, వృత్తి వ్యాపారాల్లో యే వ్యవహారాలన్ని నమ్మడానికి అవకాశం లేదు. ఉద్యోగంలో యితరులు చేసిన పొరబాటులకు కూడా మీరే బాధ్యతనహించవలసిన పరిస్థితి యేర్పడుతుంది. విశాఖ నక్షత్రజాతకులు మిగిలిన వారికంటే ఉదయం జాగ్రత్తగా ఉండడం అవసరం.

వృశ్చికం:
(విశా 4 పా, అనూ, జ్యే)
వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. కోర్టు వ్యవహారాలు యిది నరకటికంటే బాగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు. జ్యేష్

విజయవాడలో జనసంఘ మహాసభల సంరంభం

నాయకుల ఆగమనం : కార్యవర్గ సమావేశం

విజయవాడ, జనవరి 21 : భారతీయ జనసంఘ కార్యవర్గ సమావేశం, యీ ఉదయం ఆచార్య దీనదయాళ్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సమావేశం రేపు అహరవుతుంది.

ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయతో సహా 30 మంది సభ్యులు యిందులో పాల్గొంటున్నారు.

ఈ సంస్థ కార్యకలాపాల విస్తరణ, కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తినిస్తున్న భారత రాజ్యాంగంలోని 370 వ అధికరణను తొలగించటం, దీనికోసం దేశవ్యాప్తంగా ఉద్యమం నడపాలనే జమ్మూకాశ్మీర్ జనసంఘ ప్రతిపాదన—ఈ మొదలైన అంశాలపై కార్యవర్గం చర్చ జరుపుతుందని సంఘ ప్రతినిధి ఒకరు చెప్పారు.

నేడు దేశాన్ని చికాకుగురుస్తున్న అణుబాంబు తయారీ, కమ్యూనిస్టుపై దురాక్రమణ ఉద్దేశ్యాలు, భారత విదేశాంగవిధానము, వాస్తవ ప్రణాళికలాంటి సమస్యలను గూడా కార్యవర్గం చర్చిస్తుందని ఆయన తెలిపారు.

నూతన అధ్యక్షుని రాక

భారతీయ జనసంఘం అధ్యక్షుడుగా ఎన్నికయిన శ్రీ బచ్‌రాజ్ వ్యాస్, ఈ ఉదయం యిక్కడికి వచ్చారు. జనవరి 23 న ప్రారంభం అవుతున్న సంఘం 12 వ మహాసభకు వీరు హాజరవుతారు.

శ్రీ వ్యాస్‌కు విజయవాడ స్టేషన్‌వద్ద పెద్ద జనసమూహం జయజయధ్వానాలతో స్వాగతం చెప్పారు. వీరితో చాలామంది స్త్రీలు గూడా ఉన్నారు.

అభ్యుదయసంఘం అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. రామారావు, జనసంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ అవసరాల రామారావు, యింకా పలువురు ప్రముఖులు, శ్రీ వ్యాస్‌ను పూలమాలలతో ముంచెత్తారు.

మహిళా సభ్యురాండ్రు 'హారతి' పట్టి స్వాగతం చెప్పారు.

ఈ సమావేశాలకు హాజరు కావటానికి సర్వసూరిలో గత సంవత్సరం అధ్యక్షుడు ఆచార్య దీనదయాళ్ హాజరై, ప్రభుత్వ కార్యదర్శి శ్రీ దీపనయాళ్ ఉపాధ్యాయ, లోక్‌సభలో జనసంఘం వర్గనాయకుడు శ్రీ జస్టు. ఎం. త్రివేదీ, నానాజీదేశ్‌ముఖ్, పండిత యుద్ధదత్‌శర్మ, మదరాసురాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శివకొలుంబు, కెప్టెన్ కిషన్‌చంద్ (ఉత్తరప్రదేశ్) బ్రిగేడియర్ (రాజస్థాన్ శాసనసభ్యులు), ఉత్తమరావ్ పాటిల్ (మహారాష్ట్ర), కుషాభావ్ ఠాక్రే (మధ్యప్రదేశ్.)

ప్రవక్తలు, వేదాంతుల ఉద్బోధల అధ్యయనం

మనస్తత్వ శాస్త్రవేత్తలకు డా॥ సయ్యర్ సూచన

బెంగుళూర్, జనవరి 21 : కోట్లాది ప్రజల భావనా సరళిపై ప్రభావం చూపిన మన వేదాంతులు, ప్రవక్తలరచనలను శ్రద్ధగా అధ్యయనంచేసి, వాటి విలువను గుర్తించవలసిందిగా మనస్తత్వ శాస్త్రవేత్తలు, మనసికారోగ్య నిపుణులకు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ వేడుకున్నారు. "నిర్మాణాత్మకమైన మానసికారోగ్యంలో ఆసక్తి కలవారు, కోట్ల ప్రజల భావనాసరళిని తీర్చి దిద్దిన మహామహుల జీవితాలు, వారి రచనల అధ్యయనాన్ని నిర్లక్ష్యం చేయరాదు" అని, మానసికారోగ్య సమస్యలపై వైద్యుల సదస్సును ప్రారంభిస్తూ శ్రీమతి సుశీలా నయ్యర్ అన్నారు.

రాష్ట్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ నాగప్ప అధ్యక్షత వహించారు.

ఆధునిక మనస్తత్వ శాస్త్రవేత్తలుకొందరు మతాన్ని, రాముడు, కృష్ణుడు, బుద్ధుడు, క్రీస్తు, మహమ్మద్, గాంధీవంటి అవతార పురుషుల విశిష్టతకు "మనస్తత్వ శాస్త్ర పరిభాషలో అన్వయంచెప్పి" వాటి ప్రభావాన్ని తక్కువగా చిత్రించాలని యత్నించడం శోచనీయమని డాక్టర్ సుశీలా నయ్యర్ అన్నారు.

చేప ఎన్నికల ఫలితం

ఎవరూ దోస్తాం చెప్పలేరని గవర్నరు గిరి

న్యూఢిల్లీ, జనవరి 21 : కేరళ ఎన్నికల ఫలితం ఎట్లా వుండేదీ కొమ్ములు తిరిగిన జ్యోతిష్కులుకూడా చెప్పలేరని అర్థమైనట్లు గవర్నరు వి. వి. గిరి వేడుకున్నారు.

కేరళరాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న రక్షణ సమస్యల గురించి కేంద్ర ప్రభుత్వాధికారులతో చర్చించే నిమిత్తం శ్రీ గిరి 5 రోజుల క్రితం ఇక్కడకు వచ్చారు. ప్రధానమంత్రి, రక్షణ వ్యవహారాలమంత్రి, ఆర్థికమంత్రి ఈ ముగ్గురినీ ఆయన కలుసుకొన్నారు.

శ్రీ గిరి నేడు రాష్ట్రపతిని, ఉపరాష్ట్రపతిని సందర్శించారు.

కేరళ గ్రామీణ ప్రాంతాలలో రేషనును 10 ఔన్సులనుంచి 12 ఔన్సులకు పెంచటానికి నిర్ణయమయినదని, తలకు రోజుకు 6 ఔన్సుల బియ్యం. 6 ఔన్సుల గోధుమ ఇవ్వగలమని శ్రీ గిరి అన్నారు.

కమ్యూనిస్టునాయకుని భావం

న్యూఢిల్లీ, జనవరి 20: కేరళ ఎన్నికలలో ఏ పార్టీకీ మెజారిటీ వస్తుందని తాము అనుకోవటం లేదని మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎం. ఎన్. గోవిందన్‌నాయర్ అన్నారు.

ప్రజాస్వామ్య, సామ్యవాద శక్తు లన్నిటి సమ్మేళనం వుంటే మెజారిటీ లభించే అవకాశం వుండేదనీ, అవిగాక కమ్యూనిస్టులు అందుకు కలిసి రాకపోవటంతో ఆ ఆశ అంతరించిందనీ ఆయనన్నారు.

ముస్లింలీగు, కేరళ కాంగ్రెసు పాత్రను విధాన ప్రకటనలో వివరించాల్సిన ప్రతిపాదనకు అధినాయకులు అంగీకరించక పోవటంవల్లనే ప్రజాస్వామ్యపక్షాల సమ్మేళనం ఏర్పడే అవకాశం పరిపరివిధాలుగా ఆయనన్నారు.

భారత (మితవాద) కమ్యూనిస్టుపార్టీ కేరళశాఖ కార్యదర్శి సి. అచ్యుతమీనన్ త్రిశూరులో ఒక ప్రకటనచేస్తూ, ప్రజాస్వామ్యపక్షాల సమ్మేళనం ఏర్పరచే యత్నం భగ్నం కావటానికి 'డాంగేవ్రా రివల్యూషనరీ పోషిస్తున్నదే కారణమని శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్‌చేసిన ఆరోపణను ఖండించారు. అందుకు పూర్తి బాధ్యత నంబూద్రిపాద్ వర్గానిదేనని, కాంగ్రెస్‌ను ఓడించటం ఎంత అవసరమో మాకు, ప్రతిపక్షాలకు కలియికను [illegible] దానికి నంబూద్రిపాద్‌వర్గం అంగీకరించకపోవటమే ఇందుకు కారణమన్నారు.

సింహళంతో వ్యాపారం

ప్రభుత్వ నిర్ణయం

కొలంబో, జనవరి 21 : సింహళంతో వ్యాపారాన్ని పూర్తిగా సింహళీయం చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది.

ఇతర దేశాలవారు సింహళ వ్యాపారులుగా చలామణీ అయేందుకు వీలులేకుండా ప్రభుత్వం "సింహళ వ్యాపారి" అనేమాటకు స్పష్టమైన నిర్వచనాన్ని ఇస్తుంది.

హిందీ వ్యతిరేక ఉద్యమం

డి. యం. కె. కి ముఖ్యమంత్రి హెచ్చరిక

మద్రాస్, జనవరి 21: ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం నేడు శాసనసభలో జనవరి 26 వ తేదీ రిపబ్లిక్ దినమును సంతాప దినముగా పరిగణించాలని ద్రవిడ మున్నేట్ర కజగము చేసిన నిర్ణయం పురస్కరించుకొని ప్రభుత్వము ఈ నిర్ణయాన్ని తీవ్రమైన విషయంగా పరిగణించగలదని చెప్పారు. అందోళన శాంతియుతముగా జరిగినా ప్రభుత్వము ఈ విషయము తీవ్రంగానే చూస్తుందని ఆయన అన్నారు.

రిపబ్లిక్ దినము అంటే తమకు అగౌరవ భావం ఏమీలేదనీ, హిందీ నిర్బంధమునకు మాత్రం తాము వ్యతిరేకులమని శ్రీ పెరుంచజి యన్ ఇచ్చిన సంజాయిషీని ముఖ్యమంత్రి అంగీకరించలేదు.

యువకునికి గాయాలు

మద్రాసు, జనవరి 21: గుర్తు తెలియని 18 సంవత్సరాల యువకుడు ఒకరు ఇనాళ ఉదయం పార్కుస్టేషన్ దగ్గర విక్టోరియా రైలుక్రింద పడ్డాడు. బాగా గాయాలు తగిలాయి. స్పృహ తప్పినస్థితిలో జనరలు ఆస్పత్రిలో చేర్చారు.

గృహనిర్మాణ మండలితో మంత్రివర్గ జోక్యం

యు. డి. ఎఫ్. నాయకుని రాజీనామా

హైదరాబాద్, జనవరి 21 : గృహనిర్మాణ మండలి వ్యవహారాల్లో మంత్రివర్గ జోక్యానికు అసమ్మతిగా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ కె. వి. నారాయణ రెడ్డి మండలి నిర్వహణానికి రాజీనామా ఇచ్చారు. రాజీనామాకు దారితీసిన పరిస్థితులను వివరిస్తూ రేపు ఒక ప్రకటన చేయనున్నట్లు ఆయన చెప్పారు.

బ్రిటిష్ రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ ఎఫ్. ముల్లే, భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను నేడు 19-న న్యూఢిల్లీలో దర్శించినప్పటి చిత్రం.

లూకాస్-టి. వి. ఎస్. ప్రతిభల సహకారానికి ప్రతీకం

వెంకటరామన్ ప్రశంస : కర్మాగారానికి శ్రీ కామరాజు ప్రారంభోత్సవం

మద్రాస్, జనవరి 21 : లూకాస్ టి. వి. ఎస్. ల సంయుక్త సహకారం పారిశ్రామికరంగంలో సహకారానికే గాక ప్రతిభల సహకారమని మద్రాస్ పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నిన్న లూకాస్—టి. వి. ఎస్. కర్మాగారం ప్రారంభోత్సవమునకు పంపిన సందేశములో అన్నారు.

ఈ కర్మాగారమునకు ప్రారంభోత్సవము చేస్తూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. రామరాజు మనదేశమునకు రావలసిన యంత్ర పరికరాలనే గాక ఇతరదేశాలకు ఎగుమతిచేయుటకు కూడా యత్నించడం అవసరం అని చెప్పారు. ఉత్సవమునకు అధ్యక్షతవహించి ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం టి. వి. ఎస్. సంస్థకు స్వర్గీయ సుందరం అయ్యంగార్, ఇంగ్లండులో లూకాస్ ల చిత్రపటాలను ఆవిష్కరించారు.

ప్రార్థనానంతరము టి. వి. సుందరం అయ్యంగార్ లండ్ సన్స్(ప్రవేట్) లిమిటెడ్ చైర్మన్ శ్రీ టి. ఎస్. రాజం స్వాగతమునిచ్చి మద్రాస్ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి శ్రీయుతులు కామరాజు, భక్తవత్సలం చేస్తున్న కృషిని అభినందించారు.

"పారిశ్రామికంలో దినదినాభివృద్ధి అవుతున్న మోటారు పరిశ్రమకు కావలసిన విద్యుత్ పరికరాల ఉత్పత్తికోసము లూకాస్. టి.వి.ఎస్. కలసి ఈ కర్మాగారమును ఏర్పాటుచేశాయి ఈవిధంగా మోటారు పరిశ్రమకు సేవచేసే నిమిత్త ఈ భాగములు 50 సంవత్సరాల అనుభవం జోడించబడింది ప్రస్తుతము ఈ కర్మాగారం స్టార్టరు, మోటారు జనరేటర్లు, రెగ్యులేటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ఇగ్నిషియన్ కాయిల్స్, హెడ్ లాంపులు, ప్లాషర్ యూనిట్లు, విండ్ స్క్రీన్ వైపరులను తయారు చేస్తుంది. లూకాస్, టి. వి. ఎస్. విద్యుత్ పరికరాలు స్టేషనరీ, మెరైన్ ఇంజనులకు వాడుతున్నారు. కంపెనీ ఖర్చుపైన ఉద్యోగులకు ఇంజనీరింగ్, సాంకేతిక సంస్థలలో శిక్షణ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. వనివారికి శిక్షణ ఇచ్చే నిమిత్తము లూకాస్—టి. వి. ఎస్. ఒక సంపూర్ణమైన శిక్షణ కేంద్రమును ఏర్పాటు చేస్తున్నారు" అని శ్రీ రాజం తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం పారిశ్రామిక రంగంలో టి. వి. ఎస్. సేవను అభినందించి అధ్యక్షోపన్యాసము లో టి.వి.ఎస్ పరిశ్రమల స్థాపన ద్వారా పురోభివృద్ధి పొందగామానికి నూతన కళ కల్పించారని లూకాస్‌తో కలసి స్థాపించిన ఈ పరిశ్రమ ఫలితముగా విదేశీ ద్రవ్యము కలిసి వస్తుందని చెప్పారు.

టి. వి. ఎస్. సంస్థ సాంప్రదాయాలను పాటించవలసిందిగా ఉద్యోగులకు, కార్మికులకు ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు.

కర్మాగారమును ప్రారంభిస్తూ శ్రీ కామరాజు చక్కగా నడిచే పరిశ్రమలో టి.వి ఎస్. సంస్థ ఒకటని అన్నారు.

"వారు ఏమిచేసినా భారీగాసూదంగాచేస్తారు అందువలన జయప్రదము అవుతూ వుంటారు. ఈరాష్ట్రంలో ఇప్పుడిప్పుడే పరిశ్రమలువృద్ధి అవుతున్నాయి. మద్రాస్ ప్రభుత్వము చేయవలసిన సహాయం అంతా చేస్తున్నారు. మన దేశానికి కావలసినవే గాక విరమతి అయ్యేందుకు కూడా పరికరాలు ఇక్కడ తయారు కాగలవని ఆశిస్తున్నాను. టి. వి. ఎస్. లాంటి పరిశ్రమల ద్వారాను, ప్రభుత్వరంగము ద్వారాను పరిశ్రమలు వృద్ధికావాలని శ్రీకామరాజఅన్నారు

జనరల్ లూకాస్ చైర్మన్ శ్రీ బెర్జాం. వారింగ్ మాట్లాడుతూ పారిశ్రామిక నీతిని అర్థం చేసుకున్నందున టి వి ఎస్‌లో కలిసి పాటలో ఈ కార్మాగారము స్థాపనకు లూకాస్ అంగీకరించిందని అన్నారు. అనేక అనుబంధ పరిశ్రమలకు మోటారు పరిశ్రమ పునాది అని అన్నారు. కర్మాగారంలో స్థాపించే శిక్షణా కేంద్రము భారత దేశములో సాంకేతిక విద్యకు దోహదముగా వుండగలదని ఆశిస్తున్నామని శ్రీ బెర్జాం అన్నారు.

శ్రీ సుందరం అయ్యంగార్ శ్రీ హారీ లూకాస్‌ల చిత్రపటాలను ఆవిష్కరించవలసిన పరిశ్రమల మంత్రి శ్రీ వెంకట్రామన్ రావటానికి వీలులేక పంపిన సందేశమును పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ టి. యన్. లక్ష్మీనారాయణ చదివారు.

ఈ సందేశములో మద్రాస్‌ను ఓరియన్‌తో పోల్చి సౌకర్యాలు కల్పిస్తే మద్రాస్ ఇంకా పారిశ్రామికంగా అభివృద్ధి కాగలదని అన్నారు. మద్రాస్ రాష్ట్రంలో టి. వి. ఎస్ పేరు తెలియనివారు వేరని చెప్పారు.

కర్మాగారం నిర్మాణములో పాల్గొన్న కంట్రాక్టర్లకు శిల్పులకు ముఖ్యమంత్రి పాక్షరీ తంబుర చిహ్నములను అందజేశారు.

శ్రీ టి. ఎస్. కృష్ణ సందడ సమర్పణ చేశారు.

ఉత్తమ కళాకారుని లక్షణం

ఆంధ్ర కళామండలి కవితా గోష్ఠిలో దాశరథి సూచన

మద్రాసు, జనవరి 21 : ఉన్నదానిని నలుగురికీపంచి, ఉన్నంతలో తృప్తిగా అనుభవించి లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ కళాసేవచేసేవాడే నిజమయిన కళాకారుడని ప్రముఖ రచయిత, కవి, శ్రీ దాశరథి నిన్న సాయంత్రం దక్షిణరైల్వే ఆంధ్ర కళామండలి ఆధ్వర్యాన జరిగిన కవితాగోష్ఠిలో సూచించారు.

క్యాంటీన్‌హాలులో జరిగిన ఈ గోష్ఠికి ప్రముఖనటుడు శ్రీ ఎస్. వి. రంగారావు అధ్యక్షత వహించారు. సభాస్థలంవద్ద మండలి కార్యదర్శి శ్రీ యు. నాగభూషణం, అధ్యక్షులు శ్రీ సి. వెంకటేశ్వర్లు, స్వాగతమిచ్చారు. ప్రారంభంలో శ్రీ సంజీవరాజు ప్రార్థన చేశారు. శ్రీ దాశరథి ప్రసంగిస్తూ హృదయానికి కావలసిన ఆహారం కళ అనీ, మందు సాహిత్యం అనీ నిర్ణయించారు. సామాన్య మానవునికిన్నీ మూర్ఖుడు తన కిరణశక్తి ద్వారా క్రమంగా లాగివేయగలిగినప్పటికీ కళాకారునిలో గల సృజనాత్మకశక్తిని హరించలేడని, అది నిరంతరం సజీవమై నట్టిదని చెప్పారు. తమ రచనలలోని కొన్ని కవితలను చదివి తగు వ్యాఖ్యానంతో వివరించారు. సభ్యులు శ్రీ దాశరథి కవితాశక్తిని మెచ్చుకున్నారు. ఇట్టి కవితాగోష్ఠి, సమావేశాలే తమ జీవితంలో స్మరణీయమయిన ఘట్టాలుగా శ్రీ దాశరథి పేర్కొన్నారు. మండలి కార్యకలాపాలను ప్రశంసించారు. శ్రీ ఎస్. విరంగారావు మాట్లాడుతూ మండలి కృషిని అభినందించారు. దాశరథి కవితనుగ్గడించారు. దక్షిణరైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీరు శ్రీ సి. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ ప్రవచన ఖ్యాతిగాంచిన నటుడు శ్రీ రంగారావు అని తమ అభినందనలు తెలిపారు. దాశరథి కవితను ప్రశంసిస్తూ షేక్స్‌పియరు కోవకుచెందిన గొప్పరచయితగా వర్ణించారు. శ్రీ నాగభూషణం వందనసమర్పణ 'జనగణ'తో సభ ముగిసింది.

సున్నపురాతి గనుల వద్ద ట్రక్కు ప్రమాదం

రాయ్‌పూర్, జనవరి 21 : భిలాయ్ ఉక్కు కర్మాగారం సమీపంలోని సందినీ సున్నపురాయి గనులవద్ద ఒక ట్రక్కు తల్లక్రిందులై నందువల్ల జరిగిన ప్రమాదంలో 7 గురు కార్మికులు మృతులైనారు. ట్రక్కు వెనక్కు వడుస్తూ వుండగా బండి డ్రైవరు వళంతప్పి పోయింది! అప్పుడు ఈ ప్రమాదం జరిగింది.



గవర్నరు శ్రీ పి. చంద్రారెడ్డి 18 వ తేదీన ట్రాఫిక్ కార్యాలయం ఆవరణలో పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కును ప్రారంభించారు. ఈ పార్కులో విద్యార్థులు సైకిళ్ళు, పెడల్ కార్లతో రోడ్డు భద్రతను నేర్చుకుంటున్నారు.

రోగాలకు రాగాలచికిత్స

హైదరాబాద్, జనవరి 21: 'రాగాలవల్ల రోగాలు కుదుర్చవచ్చు' అని పండిత శ్రీ వేదాల రామానుజస్వామి బాలాజీ భవన్‌లో ఆయుర్వేదాన్నిగూర్చి ఉపన్యసిస్తూ చెప్పారు.

శ్రీరామానుజస్వామి ఇలా అన్నారు: "ఇప్పటికి 800 రోగాలమీద కృషి జరిగింది. రోగాలకు సంబంధంగా ఒక పిచ్చిరోగి వున్నాడనుకోండి. వాడు మందు త్రాగడు. బలాత్కారముగా నోట్లోపోస్తే మన మొహాన ఉమ్మేస్తాడు. అటువంటి రోగికి శ్రీరాగము ఆలాపనచేసి వినిపించిన అతడు ఉద్రేకము తగ్గి దారికివస్తాడు. చెప్పేటట్లు వింటాడు. ఋయాది అనేక వ్యాధుల మీద సంగీతము పనిచేస్తుంది. ఆయుర్వేదమునకు జ్యోతిశ్శాస్త్రము, మంత్రశాస్త్రము, సంగీతశాస్త్రము, యోగశాస్త్రము మున్నగు కళలు 14విద్యలు అంగభూతముగా వున్నాయి.

నాలుగవ ప్రణాళికలో విద్యాకార్యక్రమాలు

రాష్ట్రాలకు ప్రణాళికాసంఘం "ఆదర్శ సూత్రాలు"

న్యూఢిల్లీ, జనవరి 21 : నాలుగవ ప్రణాళికాకాలంలో విద్యాకార్యక్రమాలను రూపొందించడానికి "ఆదర్శ సూత్రాలను" రాష్ట్రప్రభుత్వాలకు ప్రణాళికాసంఘం సూచించింది.

విద్య అన్ని స్థాయిలలోను అభివృద్ధి అంశాలకు, శిక్షణకు ఈ సూత్రాలలో అత్యంత ప్రాధాన్యాలు ఇచ్చినట్టు తెలుస్తున్నది.

సెకండరీస్థాయిలో సమగ్రమైన వృత్తి విద్య, ప్రాథమిక స్థాయినుండే ప్రకృతి పరిశీలనతో ప్రారంభించి క్రమేణా విజ్ఞాన శాస్త్ర బోధన, ఉపాధ్యాయుల శిక్షణపట్ల ఇతోధిక శ్రద్ధ చూపడంద్వారా విద్యాప్రమాణాల పెంపుదల, అర్హతలతోపాటు అధ్యాపకుల వేతనాలు పెరిగే ఏర్పాట్లు, గ్రంథాలయాలు, శాస్త్ర ప్రయోగాలపాఠశాలను పెంపొందించడం మొదలైన చర్యలను ఈసూత్రాలలో సూచించారు.

ఇప్పుడున్న విశ్వవిద్యాలయాలకు అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకత దృష్ట్యా నాలుగవ ప్రణాళికా కాలంలో కొత్త విశ్వవిద్యాలయాలను నెలకొల్పరాదని ప్రణాళికాసంఘం సూచించింది. కొత్త విశ్వ విద్యాలయాల స్థాపనకు ప్రత్యామ్నాయంగా సుమారు పదివేలమంది విద్యార్థులతో కూడిన కళాశాల, లైబ్రరీ, లేబరేటరీ మొదలుగాగల సకల సౌకర్యాలున్న ప్రాంతాలలో ఉన్నత విద్యాసౌకర్యాలను కల్పించవలసినదని ప్రణాళికా సంఘం సూచించింది.

ఉన్నత విద్యాభి సాభిలాషగల ప్రతిభవంతులైన విద్యార్థులను ఋణాలరూపంలో ఉపకారవేతనాలిచ్చిద్వారా ప్రోత్సహించే నిమిత్తం విస్తృత కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రణాళికా సంఘం సూచించింది. ఋణాలరూపంలో ఉపకార వేతనాలు ఇచ్చేపద్ధతి వల్ల ఎప్పటికి తీరలేని నిధులేర్పడ గలవని కూడా సూచించడం జరిగింది.

సాంఘిక న్యాయం అనాథ్ర ప్రతిభ అర్థిక పరిస్థితి అనే రెండింట దృష్ట్యా ఇచ్చే ఉపకార వేతనాలసంఖ్య పెంపొందించాలనీ, గ్రామీణప్రాంతాలలో ప్రత్యేకించి హరిజన, గిరిజన ప్రజలలో విద్యాభ్యాసాన్ని దోహదం చేయాలని ప్రణాళికా సంఘం సూచించింది.

ట్రాఫిక్ ఇంజనీరింగ్‌లో డిప్లమా

మద్రాస్, జనవరి 21 : మద్రాస్ విశ్వవిద్యాలయంలో ట్రాఫిక్ ఇంజనీరింగ్ డిప్లమా తరగతి ప్రారంభము కానున్నది.

ఇనాళ ఉదయం రోడ్డు భద్రతా వారము సందర్భమును పిల్లల థియేటరులో జరిగిన గోష్ఠిలో పోలీసు కమిషనర్ సింగారవేలు ఈ విషయాన్ని వెల్లడించి ఉపాధ్యాయులు ఇందుకు అంగీకరించి వివరాలు పంపకపోవడాన్ని తెలియజేశారు.

గోష్ఠిని ప్రారంభిస్తూ డా. లక్ష్మణస్వామి మొదలియార్ సబ్‌వేల నిర్మాణము, రోడ్డు వెడల్పుచేసేవని, శీఘ్రంగా జరిగే మార్గములను ఇంజనీర్లు అవ్వేషించాలని చెప్పారు. ప్రభుత్వ బస్సులకుకూడా ప్రవేటు బస్సులకు వర్తించే నిబంధనలు వర్తింపజేయాలనీ, కొత్తాలుబజారుదగ్గర రద్దీని తగ్గించడానికి గాను నగరము వలమూలల బజార్లను ఏర్పాటు చేయాలని డాక్టర్ మొదలియార్ సూచించారు.

ట్రాఫిక్ విభాగము సూపరింటెండెంటు శ్రీ కె. రాధాకృష్ణన్ నగరములోని రవాణా సౌకర్యాన్ని వివరించారు.

రవాణార్థ డివిజనల్ ఇంజనీరు శ్రీ ఆర్. తిల్లయినాయగం విమానాశ్రయంనుంచి నగరానికి ఎక్స్‌ప్రెస్ రహదారి నిర్మాణము చురుకుగా సాగుతున్నట్లు చెప్పారు.

హైదరాబాదు, జనవరి 21 : జంటనగరాల ఇండ్ల యజమానులసంఘం నేడు ఒక విజ్ఞప్తిని మేయరుకు సమర్పిస్తూ ఆస్తిపన్ను వగయిరాల పెచ్చింపును వ్యతిరేకించారు.

సైగాన్‌లో సంక్షోభం

బౌద్ధుల ప్రదర్శన

సైగాన్, జనవరి 21 : ఇక్కడి బౌద్ధుల ప్రధాన కార్యాలయంవద్ద జనసమూహానికి ప్రభుత్వ బలగాలకూ నిన్న మళ్లీ పోరాటం చెలరేగింది. జనం రాళ్లు పుష్పగారకరభటులు బాష్పవాయువు ప్రయోగించారు.

పోలీసులు 24 మందిని అరెస్టు చేశారు. కనీసం 6 గురు సైనికులు దెబ్బలు తగిలాయి.

ప్రజలల్లోనికి వ్యతిరేకంగా అయిదు గురు సమున్నత బౌద్ధభిక్షువులు అక్కడ ప్రదర్శన చేశారు జరుపులుబ్బాగుం. వారి నాయకుడు థిచ్ త్రిక్వాంగ్ ప్రస్తుత ప్రభుత్వం పడిపోయేవరకూ ప్రదర్శనలు సాగుతుందన్నారు.

రక్షక జలగలు బౌద్ధ కార్యాలయంమీదికి చేరబాంబును విసరటంతో గలభారేగిందని బౌద్ధులు అంటున్నారు. కాని అధికారవర్గాలు అది విజయకరంఉన్నారు. గుంపును చెదరగొట్టేందుకు సైనికులు ఒక డజను చేతి బాంబులను విసిరారు. భారీతూటాలతో తుపాకులు పేల్చారు. తుపాకులు పన్నెండట్టండి జనంమీదికి వెళ్లారు. ఒక 50 మంది జనం బజారులో చతికిలబడి సైనికులను గేలిచేస్తూ కేకలు వేయసాగారు. ఒక స్త్రీకాలిస్తే కాల్చండి అని గుండెలు చూపుతూ ప్రభుత్వ బలగాలను తిట్టిపోసింది.

కొత్త పంచదార మిల్లులు

మద్రాస్, జనవరి 21 : రాష్ట్రంలో మరో ఏడుపంచదార మిల్లుల స్థాపనకు అనుమతినివ్వవలసిందిగా రాష్ట్రప్రభుత్వము కేంద్రాన్ని కోరింది. పరిశ్రమలమంత్రి శ్రీ వెంకట్రామన్ ఈ విషయాన్ని నేడు శాసనసభలో వెల్లడిస్తూ వీనిలో మూడు సహకారరంగములో, 4 ప్రవేటురంగములో వుండగలవని చెప్పారు.

కాగితము మిల్లులు

మద్రాస్, జనవరి 21 : తంజావూరు జిల్లాలో ప్రవేటురంగములో రెండు కాగితము మిల్లుల స్థాపనకు లైసెన్సులు మంజూరు చేసినట్టు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడు శాసనసభకు తెలియజేశారు. వీనిలో ఒకటి పట్టు కోట్టైతాలూకాలోవుండగా దనిఅయనఅన్నారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 4

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1965 must be within the prescribed age limits. Relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan migrated on or after 1.1.64. No relaxation for others save in exceptional circumstances; and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates, except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 23 × 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview.

Closing date for receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 7.50 P (Rs. 1.87 P for Scheduled Castes and Scheduled Tribes) is 22nd February, 1965 (8th March, 1965 for applicants from abroad).

Posts at S. Nos. 3 and 6 permanent. Three posts at S. No. 2 and post at S. No. 7 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 4, 10 and 11 temporary but likely to be made permanent. Posts at S. Nos. 1, 5, 8, 9, 12, 13, 14, 15 and 16 temporary but likely to continue. Three posts at S. No. 2 temporary.

One post at S. No. 2 reserved for Scheduled Tribes if such suitable candidates available; otherwise treated as unreserved.

1. FIVE SUPERINTENDING ENGINEERS (CIVIL) FOR THE BORDER ROADS DEVELOPMENT BOARD, MINISTRY OF TRANSPORT. Pay Rs. 1300—60—1600—100—1800 *plus* special concessions: (i) Free ration and single accommodation except while serving in static installation or in non-concessional areas; (ii) Free medical treatment for self only; (iii) Compensatory allowance at the rate of 33-1/3% of the basic pay subject to a maximum of Rs. 400 p.m. while serving in areas which will be determined by Government from time to time; and (iv) Initial outfit allowance of Rs. 500. Age preferably below 45 years. Qualifications essential (i) Degree in Civil Engineering from a recognised University. (ii) At least 10 years' service as Engineer in Class I posts, out of which, 5 years should be as Executive Engineer (3 years as Executive Engineer for those having experience of departmental construction of roads in hilly areas) or equivalent. *OR* At least 15 years' service as Engineer in gazetted posts, out of which 5 years should be as Executive Engineer (3 years as Executive Engineer for those having experience of departmental construction of roads in hilly areas) or equivalent.

2. SIX ASSISTANT CHIEF ADVISER FACTORIES IN THE ORGANISATION OF THE CHIEF ADVISER FACTORIES, MINISTRY OF LABOUR AND EMPLOYMENT. (3 posts for Productivity; 1 post for Training; and 2 posts for Headquarters office.) Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential *For Productivity*: (i) Degree in Mechanical/Electrical Engineering followed by a post-graduate Degree or Diploma in Industrial Engineering of a recognised University or Institute. (ii) Must have held a responsible position in an administrative or supervisory capacity for at least five years in Government Department dealing with industry or in an Engineering Workshop or factory of repute. *For Training*: (i) Degree in Mechanical/Electrical Engineering of a recognised University. (ii) Must have held a responsible position in an administrative or supervisory capacity for at least five years in Government Department or in an Engineering Workshop or Factory of repute dealing with training in Industry. *For Headquarters Office*: (i) Degree in Civil/Mechanical/Electrical Engineering of a recognised University. (ii) About five years' training experience in large Engineering Workshop or Government Department including experience of dealing with the administration of the Factories Act or the Indian Dock Labourers Act.

3. ONE INSPECTOR, DOCK SAFETY, MADRAS, UNDER THE ORGANISATION OF THE CHIEF ADVISER FACTORIES, MINISTRY OF LABOUR AND EMPLOYMENT. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential (i) Degree in Mechanical and/or Electrical Engineering of a recognised University or equivalent. (ii) About two years' practical experience in an Engineering workshop.

4. TWO APPRAISERS (CHEMICAL ENGINEERING EXPERTS), CUSTOMS DEPARTMENT, MINISTRY OF FINANCE. Pay

కంకిపాడులో బియ్యం మిల్లుపై దాడి

రు. 18 వేల విలువగల బియ్యం స్వాధీనం

విజయవాడ, జనవరి 22 : నిన్నరాత్రి ఇక్కడికి 12 మైళ్ళ లోని కంకిపాడులో ఒక బియ్యం మరపై అకస్మాత్తుగా దాడిచేసి పోలీసులు రు 18 వేల విలువగల బియ్యం, ధాన్యమును స్వాధీనము చేసుకున్నారు. ఇందులో 4000 క్వింటాల్సు ధాన్యం, 110 క్వింటాల్సు బియ్యం వున్నాయి. మిల్లుకు సీలువేశారు.

ధాన్యం కంట్రోలు పుత్తర్వు ధేశపక్షణ నిబంధనల క్రింద సి. ఐ. డి. పోలీసులకు చెందిన ప్రత్యేకదళముహారు ఈ దాడిని నిర్వహించారు.

జనతాహారి
బకులేక్స్
తీయని విరేచనకారి
చాకొలెట్

తెల్ల వెంట్రుక లుండవు
పెరగడం మాకు ఇష్టంలేదు. జనీ "మా కేష్ రంజన్" ఆయుర్వేదిక్ పెంటెడ్ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదటత్వాచ్చి నల్లగా మారి, ఆటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును, ఈఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధిపరుచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/-.
Punjab Ayurved Bhavan (65)
P. O. Katri Sarai (Gaya)

పండిత
డి. గోపాలాచార్యులవారి
శ్రీ సుధామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మదురాను-17

'ఉషా పరిణయం' నృత్యనాటక ప్రదర్శన

రాజమండ్రి, జనవరి 15 : నుకర సంక్రమణ పర్వ దినాన నిన్న సాయంత్రం, విక్రమ హాలులో శ్రీ గాత్ర లలిత కళా సంఘం ఆధ్వర్యాన, సుప్రసిద్ధ కూచిపూడి నృత్య నాట్య కళా కోవిదులు, పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ బృందంవారు 'ఉషా పరిణయం' నృత్య నాటకా ప్రదర్శనం జరిపి, కళాభిమాన ప్రేక్షకుల ముగ్ధులను చేశారు. పద్మశ్రీ శర్మ ప్రదర్శించిన హోన— భావ— లాస్య సంభాషణ పత్కాలాలనుచితంగానూ, ఉత్తమమైనవి గానూ నాటకప్రదర్శనం సిద్ధప్రేక్షక ప్రముఖులు ప్రశంసించారు. శ్రీమతి రవణం గోవిందమ్మ, నాటకం అవగాహే, తను ప్రేమించగల ఉషా పాత్ర నర్యదృతంగా పోషించి చూపించిన పద్మశ్రీ శర్మకు కానుకగా ఎచ్చారు. శ్రీ బుగ్గా సాయిప్రసాద్ శాస్త్రి నట వర్గానికి కృతజ్ఞత తెల్పారు. పద్మశ్రీ శర్మ తన నాట్యాచార్యులు శ్రీ చింతా కృష్ణమూర్తి గారికి తమ కృతజ్ఞత తెల్పారు.

శ్రీ వి. కమలాకరరావు, శ్రీ హెచ్. బి. వి. శర్మ, శ్రీ న్యాయపతి లాయవరావు, చింతలూరి జానకిరామయ్యగార్లు తమ సంఘం తరపున ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు.

(స్వ. వి)

"గుడిగంటలు: నాటిక" ప్రదర్శన

గుంటూరు మ్యునిసిపల్ ఎంప్లాయీస్ డ్రామెటిక్ ఎసోసియేషన్ ప్రభుత్వ మహిళ సంబంధంగా గుంటూరు బ్రాడీపేట బాలానంద కేంద్రంలో శ్రీ చిల్లర భావనారాయణచే రచింపబడిన "గుడి గంటలు" సాంఘిక నాటకం ప్రదర్శించబడింది.

దీన్ని పై ఎసోసియేషన్ సభ్యులు సమర్థవంతంగా ప్రదర్శించి, ప్రతిపాత్రను సజీవమైన దాన్నిగా సృష్టించి, ఆశేష ప్రజాళి ఆదరాభిమానాలను చూరగొన్నారు. ఇందులో నాయిగా శ్రీ కె. సి. హెచ్, యల్. నరసింహమూర్తి, సీతాపతిగా శ్రీ యల్. వి. యస్. శాస్త్రి, పిచ్చయ్యగా శ్రీ జి. వెంకటేశ్వర్లు, భూషణంగా శ్రీ యం. భరతమూర్తి భద్రాచలంగా శ్రీ కె. జయరావు, కామేశ్వరిగా కుమారి సాయికుమారి నటించారు. నాటకానికి శ్రీ నరసింహమూర్తి దర్శకత్వం వహించారు. శ్రీ గంప రామచంద్రరావు సహకారం జరిపినారు.

బ్రిటిష్ విదేశీల అభివృద్ధివ్యవహారాలమంత్రి శ్రీమతి బార్బరా కాసిల్ ఇటీవలి తమ భారతపర్యటనానంతరంలో న్యూఢిల్లీలో కేంద్ర ఆరోగ్యమంత్రి డా॥ సుశీలానయ్యర్‌ను దర్శించినప్పుడు నెత్తురు ఎక్కించటానికి సంబంధించిన ఒక 'ఫిల్ముల' పెట్టెను బహూకరిస్తున్న దృశ్యం.

సేతు సముద్రం కాలవ ప్రాజక్టు ఆవశ్యకత

దేశభద్రత దృష్ట్యా కూడా అవసరం అని శ్రీ పాటిల్ ప్రకటన

మద్రాస్, జనవరి 21 : రామేశ్వరంద్వీపంలో రవాణా సౌకర్య సమస్యలన్నీ సేతు సముద్రంకాలవ ప్రాజక్టుతో పరిష్కారం కాగలవనీ, దేశ భద్రతదృష్ట్యా చూచినా, మరేవిధముగా చూచినా సేతుసముద్రంప్రాజక్టునిర్మాణము అత్యంత అవసరమని కేంద్రరైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ చెప్పారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణమునకు సూచనా కాలవ, పెనూకొండలో అనుభవముగల వారి సహాయం పొందవలసి రావచ్చునిగూడా శ్రీ పాటిల్ సూచించారు.

పాంబన్ రైల్వేవంతెన నిర్మాణం జూన్ ఆఖరుకు పూర్తిఅయి సూములు రాకపోకలు ప్రారంభం కాగలవని ఆయన చెప్పారు.

శ్రీ పాటిల్ శనివారం ఉదయం దక్షిణరైల్వే ప్రదాన కార్యాలయంలో పత్రికా ప్రతినిధుల సమావేశములో దూరపుచూపులో మరమ్మతు గాని, పునర్నిర్మాణంగాని. కొత్త నిర్మాణాలు గాని పెద్ద ప్రాజెక్టు సేతు సముద్రమును దృష్టిలో పుంచుకొని జరుగవలసి వుంటుందన్నారు.

తుఫాన్ బాధితులకు తక్షణ సహాయం సమకూర్చినందుకు మద్రాస్ ప్రభుత్వాన్ని ప్రత్యేకముగా నిర్మాణశాఖామంత్రి శ్రీ వి. రామయ్యను కేంద్రమంత్రి అభినందించారు.

రామేశ్వరంద్వీపకి తుఫాన్‌వలన సంభవించిన నష్టముకు పరిశీలించవచ్చిన శ్రీ పాటిల్ ఇలా చెప్పారు: "కొంతమంది ఇంజనీర్లు, ప్రజీలుంలోకలిసి స్వయంగా పరిస్థితిని పరిశీలించుటకు వచ్చాను. ప్రకృతి వైపరీత్యము వలన కలిగినష్టమును పరిశీలించి సత్వరము జరుగవలసిన మరమ్మతులు, దీర్ఘకాల పథకాలు గూర్చి గమనించుటకువచ్చాం.

ఈ విపత్తు ఒక రైల్వేలకే సంభవించలేదు. దీనిలోని ప్రజానీకానికికూడా సంభవించింది. మద్రాస్ ప్రభుత్వము లక్షణము సహాయానికి పూనుకున్నది. రైల్వేలతో సహకరించింది. కేంద్ర ప్రభుత్వము తరపున మద్రాస్ ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతున్నాము.

రామేశ్వరంద్వీపలో జరుగుతున్న మరమ్మతులవట్లు కేంద్రమంత్రి సంతృప్తి వెల్లడించారు. ఉచ్చిపల్లినుంచి మండపమువరకు మరమ్మతులకు రు 3 లక్షలు, మండపంనుంచి పాంబన్‌మధ్య మరమ్మతులకు రు 40 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు.

రైల్వేలకు సంబంధించినంతవరకు తుఫాన్ బాధితులకు సహాయం చేస్తున్నట్లు తెలియజేశారు. సముద్రమునెల్లకు గురిఅయ్యే ప్రమాదమువున్నందు పాంబన్-ధనుష్కోటి రైలు మార్గము పునరుద్ధరణగూర్చి బాగా ఆలోచించి నిర్ణయానికి రావలసివుంటుందని శ్రీ పాటిల్ చెప్పారు.

ఈ తుఫాన్‌వలన కీడులో ఒకమేలు కలిగిందని అది సేతుసముద్ర ప్రాజక్టు నిర్మాణమని ఆయన చెప్పారు. ఏదృష్ట్యాచూచినా తూర్పు, పశ్చిమసముద్రాలను కలిపే ఈప్రాజక్టు నిర్మాణముకు వెంటనే ప్రారంభించాలని చెప్పారు.

వాతావరణ హెచ్చరికలుగూర్చి దేశంలో ఏర్పడిన దురభిప్రాయంగూర్చి ప్రస్తావించి రైల్వేలకు తుఫాన్ హెచ్చరికలున్న ఉన్నవి హెచ్చరికలు అవసరమని, ఈ సంఘటనకు ఎవరినీ నిందించడానికి ఏలులేదని, అనుభవాన్ని బట్టి భవిష్యత్‌లో ఆదరించవలసివుందని శ్రీ పాటిల్ అన్నారు.

రామేశ్వరంద్వీపలో రాకపోకల సౌకర్యాలు సంపూర్ణంగా వుండాలంటే సేతుసముద్రం ప్రాజక్టు అవసరమని, దానితో అనేక సమస్యలు తీరిపోగలవని శ్రీ పాటిల్ చెప్పారు.

కొత్త రైల్వేమండలం నిర్మాణంపై నిర్ణయాలు జరిగిందనీ, ఆ నిర్ణయానుసారం పని జరుగుతోందనీ, కొలదిమాసాలల్లో మూడవ దక్షిణ కేంద్ర రైల్వేమండలం అవిర్భవించగలదని రైల్వేలమంత్రి ఒక ప్రశ్నకు సమాధానముగా చెప్పారు.

నిరాహారదీక్ష బెదిరింపు

హైదరాబాద్, జనవరి 22: కార్పరేషన్ సభ్యులపట్ల కమీషనర్ శ్రీ అజిత్‌సింగ్ ధోరణిని మార్చుకొనకపోతే కమీషనర్ గది ముందు నిరాహారదీక్ష పూనుతామని మజ్లిస్ సభ్యుడు శ్రీ అహ్మద్‌హుస్సేన్ నిన్న బెదిరించారు.

బడ్జెట్‌పై మాట్లాడుతూ కమీషనర్ సభ్యులపట్ల ఏమాత్రం మర్యాద చూపడం లేదనిఆయన అన్నారు.

జాయంటు పట్టాల విభజన చట్టం

హైదరాబాద్, జనవరి 22: ఆంధ్ర జాయింటుపట్టాల విభజనకు సంబంధించిన శాసనానికు గవర్నరు ఆమోదంతెలిపారు.

ఎడింబరో ప్రభువు భారతయాత్ర

మార్చినెలలో

న్యూఢిల్లీ, జన 21: ఎడింబరో ప్రభువు మార్చి 9 మొదలు 12 వరకు భారతదేశంలో పర్యటిస్తారు. ఆయన భారత ప్రభుత్వం అతిథిగా వుంటారు.

ఇక్కడినుంచి నేపాల్‌కుపోయి తిరిగివచ్చి, ఆయన మార్చి 15 మొదలు 21 దాకా జయపూర్‌ను దర్శిస్తారు.

అతివాద కమ్యూనిస్టు అరెస్టు

విజయవాడ, జనవరి 22: విజయవాడ పోలీసులు నేడు దేశరక్షణ నిబంధనలక్రింద విజయవాడపట్టణ (అతివాద) కమ్యూనిస్టు సంఘం కార్యదర్శిని నిర్బంధములోకి తీసుకున్నారు. ఇంతవరకు కృష్ణాజిల్లాలోని నిర్బంధంలోకి తీసుకున్న కమ్యూనిస్టుల సంఖ్య 17 అయింది.

శరావతి ప్రాజెక్టు

బొంబాయి, జనవరి, 22: శరావతి ప్రాజెక్టుకు జనవరి 24న ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి ప్రారంభోత్సవం చేస్తారు.

ముఖ్యమంత్రుల విషయంలో ప్రధానమంత్రి 'హక్కులు'

'వివాదం'లో దిగటానికి కామరాజ్ నిరాకృతి

న్యూఢిల్లీ, జనవరి 21 : కాంగ్రెసు పార్టీకి చెందిన ప్రధాన మంత్రి ఆ పార్టీకే చెందిన ఒక ముఖ్యమంత్రిని పదవినుంచి తప్పకోవలసిందని చెప్పవచ్చునా? అట్టి హక్కు ఆయనకు ఉన్నదా?

కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్‌ని పత్రికా విలేకరులు నేడు ఈ ప్రశ్నలు అడిగారు. ఈ విషయమై తాము ఎటువంటి వివాదంలోకి దిగదలచలేదని శ్రీ కామరాజ్ జవాబు చెప్పారు.

కేంద్ర మంత్రి మండలి ఉప సంఘం నిర్ణయాలు ఆధారంగా పదవినుంచి వైదొలగవలసిందని ప్రధాన మంత్రి ఒరిస్సా ముఖ్యమంత్రికి సలహా ఇవ్వవచ్చునా అని విలేకరులు మళ్ళీ అడుగగా ఆ సంఘం నిర్ణయాలు ఏమిటో తమకు తెలియదనీ కనుక ఆ ప్రశ్నకు జవాబు ఇవ్వజాలమనీ శ్రీ కామరాజ అన్నారు, ఆ నిర్ణయాలను ప్రధాన మంత్రి కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు తెలిపితే, అప్పుడు పార్టీ రంగంలోకి వస్తుందన్నారు.

అట్లా వుండగా, ఒక యిష్యమంత్రి' పరిపాలనా బంబంధమైన అనౌచిత్యానికి పాల్పడితే ప్రధాని స్వయంగా వ్యవహరించవచ్చునని కూడా అయనన్నారు.

ఇటువంటి సందర్భమేదీ ఇంతవరకూ రావందున, ఆ పరిస్థితిలో ఏమి చేయాలనే విషయమై పార్టీకి విస్పష్టమైన వర్ణతి ఏదీ లేదన్నారు.

పంజాబు ముఖ్యమంత్రిపై తీసుకున్న చర్యతో పోలిక తీసుకురాగా, ఒరిస్సా వ్యవహారానికీ దానికీ పోలికలేదని శ్రీ కామరాజ అన్నారు. ఒరిస్సా వ్యవహారం స్వభావం పూర్తిగా భిన్నమైనట్టిదన్నారు.

ప్రధాన మంత్రితో వ్యవహరించటంలో కాంగ్రెస్ అధ్యక్షునికిగల హక్కుల గురించి పలు ప్రశ్నలు వేయగా, శ్రీ కామరాజ నవ్వుతూ, నిన్న ప్రధాని జరిపిన పత్రికాగోష్ఠిలో ఇటువంటి ప్రశ్నలలో అయనను ఇంగారుపెట్టి చూశారనీ, మళ్ళీ ఇప్పుడు అలాచేయమన్నారా అనీ ఎదురు ప్రశ్నవేశారు.

శ్రీ కామరాజ్ నేడు శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొని కేరళలో రాజకీయ పరిస్థితినీ, పంజాబులో మంత్రివర్గ విస్తరణనూ గూర్చి మాట్లాడారు.

గంటసేపు జరిగిన ఈ సమావేశంలో శ్రీ లాల్‌బహదూర్ శ్రీ బెరేన్ మిత్రాన్ని అరోవిల సందర్శకులతో మంత్రిమండలి ఉప సంఘం నిర్ణయాలను శ్రీ కామరాజ్ కూడా తెలిసినట్లు తెలిసింది.

పంజాబు ముఖ్యమంత్రి రామ్ కిషన్ నేడు కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి రెండుసార్లు కలుసుకొని మంత్రివర్గ విస్తరణనుగురించి మాట్లాడారు. ఇంకా ఏ నిర్ణయమూ జరగలేదని ఆ తర్వాత శ్రీ కామరాజ్ అన్నారు.

'ప్రస్తుత స్థితిగతులనుబట్టి కేరళ ఎన్నికలలో కాంగ్రెసు మెజారిటీ సంపాదించే అవకాశం వున్నదని మూడురోజుల పాటు ఆ రాష్ట్రంలో పర్యటించివచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు.

ఆ ఎన్నికలకు ముందు తాము ఎక్కువకాలం కేరళలోనే గడపదలిచినట్లు కూడా చెప్పారు. ఈ వెలాఖరున కేంద్రపార్లమెంటరీ బోర్డును త్రివేంద్రంలో సమావేశపరచ నుద్దేశించినట్లునూ అప్పుడు అభ్యర్థుల నిర్ణయాని కారం అవుతుందనీ కూడా శ్రీ కామరాజ్ అన్నారు.

ఇతరరాష్ట్రాలకాంగ్రెస్ వ్యవహారాలను గురించి అడుగగా, ప్రస్తుతం తమ మనస్సును కేరళ ఎన్నికలో ఆ కట్టుకొనివున్నదని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో ఆయూబ్ ప్రభుత్వం దమననీతి

సమష్టి ప్రతిపక్షం ఆందోళన: ప్రతీకారంతో సాగుతున్నట్లు ఆరోపణ

కరాచి, జనవరి 21 :

తూర్పు పాకిస్తాన్‌లో ప్రతిపక్ష వర్గాలకు చెందిన వారిని అధికం అరెస్టు చేస్తూవుండటంవల్ల పంచవర్ష సమష్టి ప్రతిపక్షం నేడు తన ఆందోళనను వ్యక్తం చేసింది. ఇది ఇట్లా జరగడం చూస్తే దేశంలో భీతావహం కల్గించే పద్ధతిలో అధికారపక్షం పరిపాలన సాగించాలని విదితం అవుతున్నదని కూడా ఈ సమష్టి ప్రతిపక్షం విశదం చేసింది.

ఈ సమష్టి ప్రతిపక్షం ఇప్పటి దుర్లోజులపాటు పనుచేసేందుకు పాకిస్తాన్ పరిస్థితులు అనుగూర్చి చర్చించింది. ఈ సమావేశం నిన్నటితో ముగిసింది. ఈ సందర్భంలో ఒక తీర్మానంలో వీరు ప్రభుత్వం అనుసరిస్తున్న దమన నీతిని తీవ్రంగా ఖండించారు. దేశంలో అధ్యక్షపదవికి ఎన్నికలు పూర్తిఅయిన అనంతరం ఈ దమననీతి అధికం అయినట్లు వీరు భావిస్తున్నారు. ఈ ఎన్నికల అనంతరం తూర్పుపాకిస్తాన్‌లో అరెస్టులు అధికమైనాయి. ఇంతవరకు దాదాపు 500 మంది ప్రతిపక్ష కార్యకర్తలు అరెస్టు చేయబడినారు. ఇదిగాక అనేకమంది నాయకులమీద క్రిమినల్ కేసులు "పెట్టి నడిపిస్తున్నారు" అని ఈ సభవారు తమ తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ తీర్మానంలో ఇంకా ఈ విధంగా పేర్కొనబడింది. "ఈ సమలన్నీ ప్రతిపక్షాలను నిర్వీర్యపరిచే, ప్రజాస్వామ్యపు హక్కుల కోసం వారు సాగిస్తున్న పోరాటాన్ని బలహీనపరచడానికి జరుగుతున్నట్లు భావించవలసి వస్తున్నది. అంతేగాక రాజకీయ ప్రతిపక్షులపై ప్రతీకారం సాగించడంలోగూడావుంది. అధ్యక్షపదవికి ఎన్నికలలో అధికారపక్షం పరకు ఘోరాలుచేసి విజయాన్ని సంపాదించింది. ఇప్పుడు ఈ ప్రజాపీడనంకూడా ఆ ఘోరాలకు అనుగుణంగానే సాగుతున్నది.

దేశంలో రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయవలసిందిగా ఈ సభవారుకోరారు. వశం చేసుకున్న ప్రతిపక్షాల వారి ఆస్తులనుతిరిగి వారివశం చేయాలనికూడాకోరారు. దమననీతికి సంబంధించిన శాసనాలను అన్నింటిని రద్దు చేయవలసిందని విజ్ఞప్తిచేశారు.

పార్ పార్లమెంటులో ప్రతిపక్షాల విజ్ఞప్తి

పాకిస్తాన్ పార్లమెంటు ఉభయాలలో సమావేశమై నేడు కాశ్మీర్ వ్యవహారాన్నిగూర్చి చర్చించింది. ఈ చర్చలో ప్రతిపక్షాలవారు ప్రభుత్వాన్ని దేశంలో రాజ్యాంగాన్ని ప్రజాస్వామికం చేయవలసికిదిగా కోరారు. ప్రజల కోర్కెలను మన్నించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఈ చర్చలో ప్రతిపక్షాలవారు పాక్ ప్రభుత్వ విదేశాంగ విధానాన్నిగూడా తీవ్రంగా విమర్శించారు. ఈ విదేశాంగవిధానం పట్టి గందరగోళంగా వున్నదని, అది అటు చైనా ఇటు అమెరికాకుగూడా నచ్చకుండా వున్నదని వాదించారు.

కాశ్మీర్ విషయంలో దృఢమైన విధానాన్ని అనుసరించడం అవసరమని, అట్టి విధానాన్ని అనుసరించాలంటే, దేశంలో ప్రజాస్వామ్యం అత్యంత అవసరమని ప్రతిపక్షం నాయకుడు శ్రీ యూసఫ్ ఖటక్ అన్నారు.

దేశాభ్యుదయ ఎన్నికలతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యవున్న అన్ని తగాదాలు పరిష్కారం అయినాయనడం అర్థంలేని మాట అని గూడా ఆయన నిశదంచేశారు.

ప్రభుత్వపక్షం నాయకుడు ఖాన్‌సాబూర్ మాట్లాడుతూ కాశ్మీర్‌సమస్య యుద్ధం ద్వారా పరిష్కరించడం సాధ్యంకాదని, ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం అన్ని పనులు చేస్తున్నదని చెప్పారు. ప్రజాస్వామ్యం విషయం మాట్లాడలేదు.

తెనాలిలో ప్రారంభోత్సవాలు

తెనాలి, జనవరి 21 : నారిమనేటలో మాతృమూర్తి శ్రీ లక్ష్మమ్మ పేరుతో ఆంధ్రా బ్యాంకు వారు నిర్మించిన బ్రాంచి కార్యాలయం ప్రారంభోత్సవం శ్రీ యస్. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. పశ్చిమ జిల్లా కలెక్టరు శ్రీ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఆంధ్రా బ్యాంకు చైర్మన్ శ్రీ తుమ్మల సీతారామయ్య స్వాగతం చెప్పారు. ప్రార్థనం ప్రారంభించారు.

సన్యాసం

ఉయ్యూరు, జనవరి 9 : శ్రీ లలిత కళా సమితి వారు 7 తేదీన ముగ్గురు ప్రముఖులైన శ్రీయుతులు కె. రఘురామయ్య, రూపిపాల శ్రీరాంబుశాస్త్రి, పీసపాటి నరసింహమూర్తిగార్లకు డాక్టరు కె. రంగారావుగారి అధ్యక్షతను సన్యాసం చేశారు. శ్రీయుతులు పి. పుణ్యశీలశర్మ, కె. వి. యస్. శర్మ, డాక్టరు యం. సాంబశివరావు, శివరావు మన్నెగార్లు, కళాకారులు చిరా ప్రతిభసంగూర్చి మాట్లాడారు. తమకు జరిగిన సన్మానము నకు వారు కృతజ్ఞతను తెలుపుచూ నటుడు, నటన, నాటకములు, సినిమాలుగూర్చి ఉపన్యసించారు. నిమిత్త కార్యదర్శి శ్రీ శివరావు మన్నె సంగీతముతో సభ ముగిసినది.

హెలికాప్టర్ల కూల్చివేత

సైగాన్, జనవరి 21 : సైగాన్ నగరానికి ఉత్తరంలో వీయెట్‌కాంగ్ గెరిల్లాలు రెండు అమెరికన్ హెలికాప్టర్లను కూల్చివేశారు. ఇంకో ఐదు హెలికాప్టర్లను కూడా వారు దెబ్బతీశారుగాని, అవి దెబ్బతిని కూడా సురక్షితంగా తిరిగివచ్చాయన్నారు.

మాన్స్‌ఫీల్డ్
కండ బలంగల టైర్



అధిక బలం, అధిక భద్రత, అధిక మైళ్ల నడక కోసం

ట్రక్ టైర్ నుంచి మీకు ముఖ్యంగా కావలసింది ఏమిటి? దృఢత్వం. గట్టితనం...కండబలం! మ్యాన్స్‌ఫీల్డ్ కొనండి...కండబలం గల టైర్. ☐ప్రతి మ్యాన్స్‌ఫీల్డ్ కున్న ప్రత్యేక శ్రద్ధ వహించి బడుతుంది. ప్రమాదమును నిరికి దుంపుటకు వల్లను, బండితనైన శోధనవల్లను అధిక బలము...అధిక భద్రత. అధిక మైళ్లనడక. ఎక్కువసార్లు రీట్రెడ్ చేయు అవకాశం. అధిక లాభమును మోసేశక్తి సమకూర్చబడుచున్నది.

ప్రత్యేకంగా తీవఫోర్స్ చేయబడిన స్టోర్డ్: అత్యధిక భద్రత, దీర్ఘకాల మన్నిక కోసం. ప్రతి మ్యాన్స్‌ఫీల్డ్ ట్రెడ్ కున్న నిర్మాణ మందరి లోటులేదని న్యూరంటీ ఇవ్వబడినది.

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్లు అనేక వివిధరకములు: ట్రక్‌లకు, 'సర్వ టైలర్', 'హైదార్', బస్లకు, 'బ్లాన్ క్రెడ్', ఇంకా స్కూటర్‌లకు మరియు మోటార్ సైకిళ్లకు కూడా టైర్లు గలవు.

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ యు. ఎస్. ఏ. వారి సహకారంతో మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ చేత నిర్మింపబడినవి.

MRF
50 సంవత్సరముల టైర్ నిర్మాణ అనుభవం గల కంపెనీ

జలుబులు, జ్వరంనుంచి రూఢిమైన నివారణ, పొందండి



అనాసిన్ చాలా గుణకారి, ఎందుకనగా అది మందుల కూడిక—అన్నంగా వైద్యుని పౌషధ యోగంవంటిది—శీఘ్రంగా సంపూర్ణ నివారణ గలిగిస్తుంది.

- అనాసిన్‌లో వేగంగా నొప్పిని పోగొట్టే అసమాన పదార్థముల కూడిక గలదు.
- అనాసిన్, జ్వరమును తగ్గించును.
- అనాసిన్, తలనొప్పిని కలిగించే సామాన్యకారణమైన నరముల బిగువును సడలించును.
- అనాసిన్, తరుచుగా నొప్పిని, జ్వరమును, అనుసరించే నీరసమును తొలగించును.

అనాసిన్
చాలా మంచిది ఎందుకనగా అది 4 విధాల చర్యజరుపును

Registered Users: GEOFFREY MANNERS & CO. LTD. 2 బిళ్లలు 18 న.పై. మాత్రమే

మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు
ఉత్తర కూర్గు డివిజన్, మర్కారా
నెం. SAS. 40-830/63-64/11-1-65
టెండరు నోటీసు

ఉత్తర కూర్గు డివిజన్, మర్కారాకు చెంది, యీ క్రింద వివరించబడ్డ నఱుకుడుకు నిర్ణయించిన కూపులలో (గుర్తించబడిన చెట్లు) కలపను కొనుగోలు చేయుటకై నిర్ణీత ఫారంలో సీలువేసిన టెండర్లు, డివిజనలు ఫారెస్టు ఆఫీసరువారికే గాని వారిచే అధికారము పొందిన వారికేగాని 23, జనవరి 1965 శనివారము సా॥ 4 గంటలవరకు అందుకొనబడును.

పె డ్యూలు

నరుకు నెం.	కూపు పేరు		సుమారు విస్తీర్ణం ఎకరములు	చెట్ల సంఖ్య	సుమారు కలప ఘ॥అ॥
భాగమండల రేంజి					
1.	హెగ్గం చేం కూపు	IX	100	530	19942
2.	—,,—	X	100	289	7671
3.	—,,—	XI	100	363	12327
4.	—,,—	XIII	100	285	13693
5.	—,,—	XIV	100	365	19020
6.	—,,—	XV	100	443	14348

నరకబోయే కూపులను యెన్నుకొనుటకు 14-9-64 తేదీ గల తిరుగు అమ్మకము నోటీసు షరతులు యీ క్రింది షరతుల కనుగుణంగా యిదివరకు వరకే వుండగలదు.

పాక్షిక్ సర్టిఫికేటు అమ్మకము లేదు.

పాక్షిక్ డిపాజిట్టు రూ. 2000 నుండి రు. 4000 వరకు వుండును. టెండరుఫారాలు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, ఉత్తర కూర్గు డివిజన్, మర్కారా వారినుండి పని దినములలో పొందవచ్చును. ఇతర వివరములకు క్రింది సంతకమందారునకు దరఖాస్తు చేయవలెను.

ఉత్తర కూర్గు డివిజన్, మర్కారా
(సం) అబుల్లా షరీఫ్,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు.

★ కృతజ్ఞత ★

మా తల్లి శ్రీమతి చింతావళి గోవిందమ్మ గారు స్వర్గస్థులైన సందర్భంలో (10-1-65) సంతాపం తెలిపిన బంధుమిత్రుల కందరికి మా కృతజ్ఞత తెలుపుచున్నాము.

ఇట్లు
చింతావళి లక్ష్మీరాజ్యం
చింతావళి వేంకటకృష్ణమూర్తి

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras: 29766, 29767& 21747; Hyderabad: 42703.